## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:69 | గురువారం అక్టోబరు 02 2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00




## జూబ్లీహిల్స్ ఎన్నికపై సిఎం రేవంత్ కసరత్తు

- సిఎంతో మంత్రులు, పిసిసి చీఫ్ భేటీ
- గెలుపు గుర్రాల అవకాశాలతో జాబితాకు సిఎం ఆదేశం

**హైదరాబాద్,అక్టోబర్1 :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు సంబంధించిన కసరత్తును కాంగ్రెస్ పార్టీ ప్రారంభించింది. స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్‌తో పాటు జూబ్లీహిల్స్ ఎన్నిక షెడ్యూల్ కూడా వస్తుంది కాబట్టి.. కాంగ్రెస్ పార్టీ తమ అభ్యర్థి ఎంపికపై ఫోకస్ పెట్టింది. ఇందులో భాగంగానే ఈరోజు ఉదయం సీఎం రేవంత్ రెడ్డితో పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్ భేటీ అయ్యారు. ఈ భేటీలో స్థానిక సంస్థల ఎన్నికల అభ్యర్థులతో పాటు జూబ్లీహిల్స్ అభ్యర్థిపై చర్చ జరిగింది. ఈ నెల 6న ఏఐసీసీలో స్క్రీనింగ్ కమిటీ సమావేశం జరగనుంది. ఈ నేపథ్యంలో స్క్రీనింగ్ కమిటీ సమావేశంకు ముందే అభ్యర్థుల ఎంపికను పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు.జూబ్లీహిల్స్ ఉపఎన్నికకు కాంగ్రెస్ అభ్యర్థి ఎంపికపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్షించారు. దీనిపై నివేదిక ఇవ్వాలని ముగ్గురు మంత్రులకు ఆయన సూచించారు. తాజా రాజకీయ పరిస్థితులను వివరిస్తూ.. నివేదికలో అభ్యర్థుల పేర్లు, వివరాలు ఉండాలని పేర్కొన్నారు. గెలుపు గుర్రాన్ని జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో నిలబెట్టాలన్న కోణంలోనే నివేదిక ఉండాలని సీఎం పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికశాతం స్థానాలను కైవసం చేసుకోవాలని స్పష్టం చేశారు. ఈ అంశంలో ఇన్‌ఛార్జ్ మంత్రులతోపాటు ఎంపీల భాగస్వామ్యంతో వెళ్లాలని సూచించారు.

2లో

## 3న అలయ్ బలయ్ కార్యక్రమం

### ప్రముఖులకు దత్తాత్రేయ ఆహ్వానం



**హైదరాబాద్,అక్టోబర్1 :** దసరా సందర్భంగా ఏటా నిర్వహించే అలయ్ బలయ్ కార్యక్రమాన్ని 3న నిర్వహిస్తున్నామని అలయ్ బలయ్ ఫౌండేషన్ చైర్మన్‌బండారు విజయలక్ష్మి తెలిపారు. దత్తాత్రేయ తనయ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. నాంపల్లిలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో జరిగే ఈ కార్యక్రమానికి సిఎం రేవంత్ రెడ్డి చీఫ్ గెస్ట్‌గా హాజరవుతారని ఆమె వెల్లడించారు.


2 లో



## సొంతూళ్లకు బయలుదేరిన నగరప్రజలు

### ప్రత్యేక బస్సులు నడుపుతున్న ఆర్టీసీ

**హైదరాబాద్,అక్టోబర్1 :** దసరా పండుగ సందర్భంగా హైదరాబాద్ నగర వాసులు సొంతూళ్లకు పయనమయ్యారు. ప్రస్తుతం బస్‌స్టాండ్‌లు అన్ని జనాలతో కిక్కిరిసిపోయాయి. ప్రయాణికుల రద్దీ దృష్ట్యా తెలంగాణ ఆర్టీసీ ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసింది.




# ఆంధ్రప్రదేశ్ అంటే పెన్షన్ల



- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు
- దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమం అమలు
- కొత్తగా 10,578 మందికి వితంతు పింఛన్లు మంజూరు
- నవంబర్ 4న 'ఆటో డ్రైవర్ సేవలో' పథకానికి శ్రీకారం
- విద్యుత్ ఛార్జీలు పెంచం, తగ్గించే దిశగా చర్యలు
- ఉత్తరాంధ్ర సాగునీటి ప్రాజెక్టులకు రూ. 2 వేల కోట్లు
- స్త్రీ శక్తి పథకంలో 45 రోజుల్లో మహిళల 10 కోట్ల ప్రయాణాలు
- సూపర్ సిక్స్ పథకాలతో మహిళా సంక్షేమానికి పెద్దపీట
- తుగ్లక్ పాలన పోయి, ప్రజలకు స్వేచ్ఛ వచ్చింది

2లో






## విజయదశమి శుభాకాంక్షలు

విజయదశమి పండుగ సందర్భంగా సదా మీకోసం దినపత్రిక యాజమాన్యం మరియు సిబ్బంది తరపున ప్రియమైన పాఠకులకు, ప్రకటన కర్తలకు, జర్నలిస్టులకు విజయదశమి శుభాకాంక్షలు. పండుగ సెలవు కారణంగా రేపు (అక్టోబర్ 3, 2025) పత్రిక వెలువడదని గమనించగలరు.

## దసరా వెలుగులు నింపాలని సీఎం చంద్రబాబు ఆకాంక్ష



శక్తి స్వరూపిణి కనకదుర్గమ్మ ఆశీస్సులు తెలుగు ప్రజలకు ఉండాలి

సంక్షేమం, అభివృద్ధితో మహాయజ్ఞాన్ని కొనసాగించే నైతిక బలాన్నివ్వాలి

అన్న క్యాంటీన్లు, స్త్రీశక్తి, తల్లికి వందనం వంటి పథకాల ప్రస్తావన

2లో

## 3నఅలయ్ బలయ్ కార్యక్రమం

మొదటిపేజీ తరువాయి
ఏటా అలయ్ బలయ్ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని చెప్పారు. రాష్ట్ర ఉద్యమకారులకు, ప్రముఖులకు సన్మానం చేస్తామన్నారు. ఈ కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులేనని చెప్పారు. ఇప్పటికే రాష్ట్రపతి సహా పలువురు ప్రముఖులకు దత్తాత్రేయ స్వయంగా ఆహ్వానాలు అందించారు. గవర్నర్‌గా పదవీకాలం ముగియడంతో ఆయన స్వయంగా కార్యక్రమం చేపట్టారు.

# సమర్థంగా స్థానిక ఎన్నికల నిర్వహణ

రాష్ట్రంలో పోలీసుస్టేషన్ల సంఖ్య కంటే పోలీసుల్లో నైపుణ్యాలను పెంచేందుకు చర్యలు తీసుకుంటాం. పోలీసు శాఖ ప్రత్యేక విభాగాల్లోని ఖాళీలను నిపుణులతో భర్తీ చేస్తాం అని డీజీపీ తెలిపారు. తెలంగాణలో శాంతి భద్రతలు కాపాడం మా మొదటి కర్తవ్యం. తెలంగాణ అభివృధికి, పెట్టుబడులు రాకకు లా అండ్ ఆర్డర్ ఎంతగానో దోహదపడుతుంది. మా ముందు ఉన్న లక్ష్యం స్థానిక సంస్థల ఎన్నికలు సజావుగా నిర్వహించడం. మీడియా సహకారం చాలా అవసరం. పోలీస్ శాఖలో 17 వేల పోస్టులు ఖాళీ ఉన్నాయి, వాటిని భర్తీ చేయాలి. మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలవడండి. మావోయిస్టులపై నమోదు అయిన కేసులు విషయంలో సానుకూలంగా వ్యవహరిస్తా. మావోయిస్టుపై వేధింపులు ఉండవు. ప్రభుత్వం ముందు మీరు ఆత్మసమర్పణ చేసుకోండి, ముందుకు రండి. మావోయిస్టు పార్టీ నుండి బయటికి రండి. మావోయిస్టు పొలిట్ బ్యూరో సుజాత ఇటీవలే మావోయిస్టు పార్టీని వీడారు. వేణుగోపాల్ ఇచిన స్టేట్మెంట్ జగన్ ఖండించారు. మావోయిస్ట్ నేత జగన్ ఇచిన స్టేట్మెంట్ అందరూ చూసాం. వీరి మధ్యలో సమస్యలు ఉన్నట్లు తెలుస్తుంది. ప్రభుత్వం మావోయిస్టులకు అందించాల్సిన బెనిఫిట్స్ అందిస్తాం. సైబర్ క్రైమ్ నేరాలు అరికట్టేందుకు తగిన చర్యలు తీసుకుంటాం. పోలీస్ సిబ్బంది స్కిల్స్ పెంచుతాం. బేసిక్ పోలింగ్ అండ్ విజువల్ పోలీసింగ్ మానిటరింగ్ సిస్టమ్ ఇంప్రూవ్ చేస్తాము' అని కొత్త డీజీపీ శివధర్ రెడ్డి చెప్పారు.

## బిసి హక్కుల కోసం బిఆర్ఎస్ ఉద్యమించాలి

కేవలం పది వేల మంది మహిళలతో బతుకమ్మ నిర్వహించి అవమాన పరిచారని ఆరోపించారు. వచ్చే సంవత్సరం లక్ష మంది మహిళలతో బతుకమ్మ జరిపి గిన్నిస్ రికార్డులో స్థానం సంపాదిస్తామని కవిత ప్రకటించారు. బీసీ కులగణన చేపట్టినప్పుడు తప్పు అన్నారు, కానీ ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్ల జీవో ఇచ్చిన వెంటనే కేసులు వేశారని కవిత విమర్శించారు. రేవంత్ రెడ్డి సన్నిహితులే ఈ కేసులు వేశారని ఆమె ఆరోపించారు. బీసీ హక్కుల కోసం బీఆర్ఎస్ ఉద్యమం చేస్తే మంచిదని సూచించారు.బీజేపీ నేత ఈటెల రాజేందర్‌పై కూడా కవిత ఘాటు కామెంట్స్ చేశారు. ఎవరూ పోటీ చేయొద్దంటూ బాధ్యత లేకుండా మాట్లాడుతున్నారు. ఈటెల వ్యాఖ్యలు వ్యక్తిగతవేనా? లేక బీజేపీ పార్టీ స్టాండ్‌నా? అని ప్రశ్నించారు. మహారాష్ట్రలా ఎన్నికలు రద్దవుతాయని ఈటెల చెప్పడం కోర్టులను ప్రభావితం చేసే ప్రయత్నమేనని ఆమె విమర్శించారు. అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లును పాస్ చేసినప్పటికీ, వర్గీకరణ వారీగా రిజర్వేషన్లు ఇవ్వడంలో ప్రభుత్వం విఫలమైందని కవిత వ్యాఖ్యానించారు. ఈ నెల 8న కోర్టు తీర్పు వచ్చిన తర్వాత మా కార్యాచరణను ప్రకటిస్తామని ఆమె వెల్లడించారు. స్థానిక సంస్థల ఎన్నికలు జరుగు తాయో లేదో ఇంకా క్లారిటీ లేదని, పోటీపై ఇంకా నిర్ణయం తీసుకోలేదని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టు రిపేర్ పనులను ప్రభుత్వం చేపట్టడం స్వాగతించదగ్గదని పేర్కొన్నారు.

## లిక్కర్ లోడ్‌తో వెళుతున్న డిసిఎంకు ప్రమాదం

అయితే కొందరు చెల్లాచెదురుగా పడివున్న బాటిళ్లను ఎత్తుకెళ్లారు. లిక్కర్ లోడ్ డీసీఎంలో షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు అంటుకున్న ఘటన చోటు చేసుకుంది. కరెంట్ వైర్లు కిందికి ఉండటం వల్ల డీసీఎం షార్ట్ సర్క్యూట్ కావడంతో ప్రమాదం జరిగింది. స్థానికులు మంటలు వ్యాపించడాన్ని గమనించి వెంటనే ఫైర్ డిపార్ట్‌మెంట్‌కు సమాచారం అందించారు. ఫైర్ ఇంజిన్ సహాయంతో మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ఈ ఘటనలో మంటల ప్రభావంతో డీసీఎంలో ఉన్న లిక్కర్ బాటిల్స్ కొంతవరకు దెబ్బతిన్నాయి. ఇదిలా ఉంటే.. మంటల వల్ల రోడ్డు మీద కొన్ని మద్యం సీసాలు పడ్డాయి. ఇది చూసిన పబ్లిక్ అందిన కాడికల్లా రోడ్డు మీద పడ్డ సీసాలను సేకరించారు. పలువురు స్థానికులు ఆ సీసాలను ఎత్తుకెళ్లారు. స్థానిక పోలీసులు ఈ ఘటనపై సమాచారాన్ని సేకరిస్తూ మద్య నిల్వ, విద్యుత్ సేఫ్టీ అంశాలను పరిశీలిస్తున్నారు. అంతేకాకుండా షార్ట్ సర్క్యూట్ కారణాలను గుర్తించడానిక్కి ÷ర్ డిపార్ట్‌మెంట్ దర్యాప్తు కొనసాగిస్తోంది.

## కెసిఆర్ పాలనపై నోరుపారేసుకునే వారికి జాతీయ నేరగణాంక నివేదిక చెంపపెట్టు

■ ఎక్స్ వేదికగా హరీష్ రావు వెల్లడి

**హైదారబాద్,అక్టోబర్1 :**
కేసీఆర్ పాలన గురించి నోరు పారేసుకునే వారికి జాతీయ నేర గణాంక విభాగం నివేదిక చెంపపెట్టు సమాధానమని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. 2014లో రైతు ఆత్మహత్యల్లో రెండో స్థానంలో ఉన్న తెలంగాణ నేడు 14వ స్థానానికి పరిమితమైందన్నారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో అన్నదాతల ఆత్మహత్యలు రికార్డు ఉస్థాయిలో 95.84 శాతం తగ్గాయని చెప్పారు. రైతును రాజును చేయాలన్న కేసీఆర్ సంకల్పానికి, చేసిన నిర్విరామ కృషికి వచ్చిన ఫలితమని చెప్పారు. కేసీఆర్‌కు రైతుకు ఉన్నది పేగు బంధం, ఆత్మ బంధం అయితే.. కాంగ్రెస్‌కు ఉన్నది కేవలం ఓటు బంధం మాత్రమేనని విమర్శించారు. '2014లో 1347 రైతు ఆత్మహత్యలు నమోదు కాగా, 2023 నాటికి 56కి తగ్గుదల. 2014లో రైతు ఆత్మహత్యల్లో రెండో స్థానంలో ఉన్న తెలంగాణ నేడు 14 వ స్థానికి పరిమితం. 2023లో దేశవ్యాప్తంగా 10,786 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకోగా అందులో తెలంగాణ వాటా కేవలం 0.51 శాతం. 10 ఏండ్ల బీఆర్ఎస్ పాలనలో అన్నదాతల ఆత్మహత్యలు రికార్డు స్థాయిలో 95.84 శాతం తగ్గుదల. ఇవి మాటలు కాదు, కేసీఆర్ తిరగరాసిన రికార్డులు, కేంద్ర ప్రభుత్వ లెక్కలు చెబుతున్న వాస్తవాలు అన్నారు. రైతును రాజు చేయాలన్న కేసీఆర్ సంకల్పానికి, వారు చేసిన నిర్విరామ కృషికి వచ్చిన ఫలితం అన్నారు. స్వరాష్ట్రంలో ఒక్కో పథకంతో వ్యవసాయరంగానికి జీవం పోశారు.
సాగును బాగు చేశారు. రుణమాఫీతో రైతన్నకు ధీమా దొరికింది. రైతు బంధు బంధువు అయ్యింది. రైతు బీమా కొండంత భరోసా ఇచ్చింది. 24 గంటల ఉచిత విద్యుత్తు వెలుగులు నింపింది. పంట కొనుగోళ్లతో ప్రోత్సాహం అందింది. కాళేశ్వరం ప్రాజెక్టుతో సాగునీటి గోస తీరింది. మిషన్ కాకతీయతో చెరువుల పునరుద్ధరణ జరిగింది. భూగర్భ జలాలు ఉబికి బీడు భూములను పంట పొలాలుగా మార్చింది. ఉమ్మడి పాలనలో నిత్య దుర్భిక్షం, సాగు విధ్వంసం, వలసల దురవస్థ, ఆత్మహత్యల దౌర్భాగ్యం..తెలంగాణ. స్వరాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులతో సుజలమై, ధాన్యపురాశులతో సుఫలమై, సాగుభూమి సస్యశ్యామ లమై.. కేసీఆర్ పాలనలో విరాజిల్లింది తెలంగాణ. తెలంగాణను అన్నంగిన్నెగా దేశానికే ఆదర్శంగా నిలిపింది కేసీఆర్. ఆత్మహత్యల తెలంగాణను, అన్నపూర్ణగా మార్చింది కేసీఆర్. కేసీఆర్ పాలన గురించి నోరు పారేసుకునే వారికి ఇది చెంపపెట్టు సమాధానం. కేసీఆర్ కు రైతుకు ఉన్నది పేగు బంధం, ఆత్మ బంధం అయితే.. కాంగ్రెస్ కు ఉన్నది కేవలం ఓటు బంధం.' అని ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు.

# నేషన్ ఫస్ట్ ఆర్ఎస్ఎస్ నినాదం దేశ సేవలో ఎప్పుడూ ముందే

మొదటిపేజీ తరువాయి
అంతేకాకుండా ఈ అనుబంధ సంస్థల మధ్య వైరుధ్యాలు ఉండవని పేర్కొన్నారు. సంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ హెడ్గేవార్ దేశ నిర్మాణంతోపాటు స్వాతంత్య్ర పోరాటం కోసం ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా మోదీ గుర్తు చేశారు. ఇక స్వాతంత్య్రం అనంతరం ఆర్ఎస్ఎస్‌పై అనేక దాడులు జరిగాయని.. వాటన్నింటినీ తట్టుకుని నిలబడిందని ప్రధాని మోదీ తెలిపారు. శతాబ్ది ఉత్సవాలు జరుపుకొంటున్న ఆర్ఎస్ఎస్‌కు శుభాకాంక్షలు తెలిపారు. పేదల జీవితాల్లో మార్పు తెచ్చేందుకు ఆర్ఎస్ఎస్ కృషి చేస్తోందన్నారు. అసత్యంపై సత్యం, అన్యాయంపై న్యాయం, అధర్మంపై ధర్మం గెలుస్తుందన్నారు. 'నది తన ప్రవాహంతో అనేక భూముల్లో పచ్చదనం పెంచుతుంది.
నదీ ప్రవాహంలా ఆర్ఎస్ఎస్ కూడా ప్రజలకు సేవ చేస్తోంది. విద్య, వైద్యం, రైతులకు అనేకవిధాలుగా సంఘ్ సేవలు అందిస్తోంది. మన సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తోంది. ఆర్ఎస్ఎస్ చేసే ప్రతి పనిలో నేషన్ ఫస్ట్ అనేది కన్పిస్తోంది. గతంలో సంస్థ స్ఫూర్తిని అణచివేసేందుకు తప్పుడు కేసులు బనాయించడం, నిషేధించడం వంటి అనేక ప్రయత్నాలు జరిగాయి. అయినా ఆర్ఎస్ఎస్ అన్నింటినీ తట్టుకొని నిలబడింది' అని మోదీ పేర్కొన్నారు. అనేక సవాళ్లు ఎదుర్కొన్నప్పటికీ ఈ సంస్థ నేటికీ బలంగా నిలబడిందన్నారు. అవిశ్రాంతంగా దేశానికి, సమాజానికి సేవ చేస్తోందన్నారు. వారి ప్రయత్నాలు దేశంపై ఉన్న భక్తి, త్యాగం, నిబద్ధతకు నిదర్శనమన్నారు. తాజాగా విడుదల చేసిన రూ.100 నాణెంపై ఓవైపు జాతీయచిహ్నం.. మరోవైపు భారతమాత చిత్రం ఉంటుందన్నారు. స్వతంత్ర భారతదేశ చరిత్రలో మన కరెన్సీపై భరతమాత ఉండటం ఇదే తొలిసారి అని పేర్కొన్నారు. మరోవైపు ఈ ఏడాది స్వాతంత్య్ర దినోత్సవం సందర్భందా ప్రధాని మోదీ ప్రసంగిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. భారతీయులను చొరబాటుదారుల నుంచి రక్షించేందుకే డెమోగ్రఫిక్ మిషన్ చేపట్టనున్నట్లు ఆయన ప్రకటించిన సంగతి తెలిసిందే.అదీకాక వచ్చే ఏడాది బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో వరుసగా మరోసారి పాలనా పగ్గాలు చేపట్టాలని తృణమూల్ కాంగ్రెస్ పార్టీ అధినేత్రి, ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అడుగులు వేస్తున్నారు. ఆ క్రమంలో ముస్లింలు అధికంగా ఉన్న బంగ్లాదేశ్ నుంచి ఓట్ల కోసం పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ చీఫ్ మమతా బెనర్జీ చొరబాటుదారులను ప్రోత్సహిస్తున్నారని ప్రధాని మోదీ గతంలో విమర్శించిన విషయం విదితమే.

# ఆంధ్రప్రదేశ్ అంటే పెన్షన్ల పండుగే

మొదటి పేజీ తరువాయి
ఒకటో తేదీన పింఛన్ల పంపిణీతో గ్రామాలన్నీ కళకళలాడుతున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పండుగను రాష్ట్రంలో అమలు చేస్తున్నామని తెలిపారు. పేదల సేవలో కార్యక్రమంలో భాగంగా బుధవారం విజయనగరం జిల్లా గజపతి నియోజకవర్గం దత్తి గ్రామంలో సీఎం పర్యటించారు. లబ్ధిదారుల ఇంటికి వెళ్లి స్వయంగా పింఛన్లు అందించారు. కిడ్నీ సమస్యతో బాధపడుతున్న పొంతూరు అప్పలరాజుకు, ఆయన తల్లికి పింఛను అందజేశారు. అనంతరం ప్రభుత్వ పథకాల అమలు తీరుపై వారిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రజావేదిక సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొని ప్రసంగించారు. ఒకప్పుడు పండుగ చేసుకోవాలన్నా ఇబ్బందిగా ఉండేదని, ఎన్డీఏ అధికారంలోకి వచ్చాక ప్రజలకు ప్రతి నెలా పండుగ వస్తోందని సీఎం అన్నారు.
కూటమి ప్రభుత్వం వచ్చిన తరవాత నేటితో కలిపి 16 నెలల్లో రూ.48,019 కోట్లు పింఛన్లపై ఖర్చు చేసిన ఏకైక ప్రభుత్వం మనదే. రాష్ట్రవ్యాప్తంగా 50,765 మందికి రూ.2,745 కోట్లు పింఛన్లు కింద పంపిణీ చేస్తున్నాం. వృద్ధాప్య పింఛనుదారు చనిపోతే అతని భార్యకు వెంటనే వితంతు పింఛన్ మంజూరు చేస్తున్నాం. ఈ నెలలో కొత్తగా 10,578 మందికి రూ.4.23 కోట్లు వితంతు పింఛన్లు ఇస్తున్నాం. రెండు నెలలు పింఛన్ తీసుకోని 1,34,023 మందికి రూ.108 కోట్లు, మూడు నెలలుగా పింఛన్లు తీసుకోని 11,545 మందికి రూ.14 కోట్లు విడుదల చేశామని ముఖ్యమంత్రి తెలిపారు. గత ప్రభుత్వంలో ఒకటి, రెండు నెలలు పింఛను తీసుకోకపోతే కట్ చేసేవారని, ప్రజా ప్రభుత్వంలో పేదలకు న్యాయం చేయాలనే ఏకైక ధ్యేయంతో రెండు నెలలు పింఛను తీసుకోకపోయినా





మూడో నెల ఇస్తున్నామని అన్నారు.

**మహిళా సంక్షేమం, ఇతర పథకాలు**
సూపర్ సిక్స్ పథకాల అమల్లో మహిళా సంక్షేమానికి పెద్దపీట వేశామని ముఖ్యమంత్రి తెలిపారు. ఎంతమంది పిల్లలుంటే అంతమందికి 'తల్లికి వందనం' అమలు చేస్తున్నాం. ఇందుకోసం రూ.10,090 కోట్లు, 63.77 లక్షల మంది విద్యార్థుల తల్లుల బ్యాంకు ఖాతాల్లో జమ చేశాం. 'దీపం' పథకం ద్వారా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. 'స్త్రీ శక్తి' పథకాన్ని ఆగస్ట్ 15న ప్రారంభిస్తే 45 రోజుల్లోనే మహిళలు 10 కోట్ల ప్రయాణాలు చేయడం సంతోషంగా ఉందని, ఈ పథకానికి నెలకు రూ.247 కోట్లు ఖర్చు చేస్తున్నామని తెలిపారు.
ఉచిత బస్సు పథకం వల్ల ఆటో, క్యాబ్ డ్రైవర్ల ఆదాయం తగ్గకుండా ఉండేందుకు ఈ నెల 4న 'ఆటో డ్రైవర్ సేవలో' పథకానికి శ్రీకారం చుడుతున్నాం. ఒక్కో ఆటో డ్రైవర్‌కు ఏడాదికి రూ.15,000 ఆర్థిక సాయం ఇస్తామని, దాదాపు 2.90 లక్షల మంది అర్హులుగా గుర్తించామని తెలిపారు. పీఎం కిసాన్ 'అన్నదాత సుఖీభవ' కింద ఏడాదికి ఒక్కో రైతుకూ రూ.20,000 ఇస్తున్నామని చెప్పారు. అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీపై మొదటి సంతకం చేసి ఏడాదికే టీచరు పోస్టులు ఇచ్చామని, వివిధ ప్రభుత్వ విభాగాల్లో 9,093 మందిని, పోలీస్ శాఖలో 6,100 ఉద్యోగాలు భర్తీ చేశామని, ఇప్పటివరకు మొత్తం 4,71,574 మందికి ఉద్యోగాలు దక్కేలా చేశామని ముఖ్యమంత్రి తెలిపారు.

**కరెంటు ఛార్జీలు, ఉత్తరాంధ్ర అభివృద్ధి**
ఎన్డీఏ ప్రభుత్వంలో కరెంటు చార్జీలు పెంచబోమని, వీలైతే తగ్గించే చర్యలు చేపడతామని ముఖ్యమంత్రి తెలిపారు. నవంబర్ 13 నుంచి ట్రూ అప్ ఛార్జీలు యూనిట్ కు 13 పైసలు తగ్గుతాయని చెప్పారు. ఉత్తరాంధ్రను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే బాధ్యత తనదని, భోగాపురం ఎయిర్ పోర్ట్ 2026 ఆగస్టు నాటికి ప్రారంభిస్తామని అన్నారు. రాబోయే రెండేళ్లలో ఉత్తరాంధ్రలో రూ. 2 వేల కోట్ల వ్యయంతో సాగునీటి ప్రాజెక్టులు పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు. విశాఖను ప్రపంచ స్థాయి కంపెనీలకు కేంద్రంగా తయారుచేస్తామని, టీసీఎస్, కాగ్నిజెంట్, గూగుల్ డేటా సెంటర్ వస్తున్నాయని తెలిపారు.
గతంలో పాలకుల వస్తున్నారంటే పరదాలు కట్టేవారని, వచ్చినవాళ్లు వెళ్లకుండా గోతులు తవ్వేవారని, గత ప్రభుత్వంలో ప్రజలు స్వేచ్ఛగా ఉండే పరిస్థితులు లేవని అన్నారు. తుగ్లక్ పాలన పోయి, ప్రజలకు స్వేచ్ఛ వచ్చిందని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు.

## కేసీఆర్ రైతుబంధు పాలన స్వర్ణయుగం

2014లో తెలంగాణలో రైతులు, కౌలుదారులు, రైతు కూలీల ఆత్మహత్యల సంఖ్య 1,347గా ఉన్నదని, అదే 2023లో ఆ ఆత్మహత్యల సంఖ్య 56కు తగ్గిందని కేటీఆర్ చెప్పారు. అంటే 96 శాతం తగ్గుదల నమోదైందని అన్నారు. దేశంలోని రైతుల ఆత్మహత్యల్లో తెలంగాణ వాటా 2014లో 10.9 శాతం ఉంటే.. 2023 నాటికి అది 0.51 శాతం తగ్గిందని తెలిపారు. కానీ కాంగ్రెస్ అధికారంలోకి రాగానే పరిస్థితి తారుమారైందని విమర్శించారు. రెండేళ్లలోనే 700 మందికిపైగా అన్నదాతల ఆత్మహత్యలు నమోదయ్యాయని ఆందోళన వ్యక్తంచేశారు.

## దసరా వెలుగులు నింపాలని సీఎం చంద్రబాబు ఆకాంక్ష

మొదటి పేజీ తరువాయి
తెలుగు ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆకాంక్షించారు. సకల చరాచర జీవరాసులను సంరక్షించే శక్తి స్వరూపిణి అయిన కనకదుర్గమ్మ తల్లి ఆశీస్సులు అందరికీ ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని ఆయన అన్నారు.
శక్తి ఆరాధనకు ప్రాధాన్యతనిచ్చే ఈ నవరాత్రి సందర్భంగా అమ్మవారి దివ్య మంగళ రూపాన్ని తొమ్మిది అవతారాల్లో దర్శించుకున్నామని తెలిపారు. రాక్షస సంహారంతో లోకానికి శాంతి, సౌభాగ్యాలు తెచ్చిన ఆ తల్లి చల్లని చూపు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంపై ఇదే విధంగా కొనసాగాలని అన్నారు. సంక్షేమం, అభివృద్ధితో ఈ మహాయజ్ఞాన్ని కొనసాగించే నైతిక బలాన్ని అందివ్వాలని ఆయన ఆకాంక్షించారు.
అనునిత్యం పేదల కడుపు నింపే అన్న క్యాంటీన్లు, పేదల సేవలో పెన్షన్లు, మహిళామతల్లులకు ఆసరాగా నిలిచే 'దీపం', ఉచిత బస్సు ప్రయాణ పథకం 'స్త్రీశక్తి', బిడ్డలను విద్యావంతుల్ని చేసే 'తల్లికి వందనం', రైతుకు అండగా నిలిచే 'అన్నదాత సుఖీభవ', పేదల చేయిపట్టి అభివృద్ధి వైపు నడిపే 'పీ4' విధానం, పారిశ్రామిక ప్రగతితో ఈ దసరా పండుగ ఇంటింటా వెలుగులు నింపాలని ఆకాంక్షిస్తూ, మరొక్క మారు అందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు.


## జూబ్లీహిల్స్ ఎన్నికపై సిఎం రేవంత్ కసరత్తు

మొదటిపేజీ తరువాయి
సీఎం రేవంత్‌రెడ్డితో పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ కూడా సమావేశమై ఈ అంశంపై చర్చించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు సంబంధించి మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్, తుమ్మల నాగేశ్వర రావు జిల్లా ఇన్‌ఛార్జిలుగా ఉన్నారు. టికెట్ ఆశిస్తున్న అభ్యర్థుల జాబితాను సిద్ధం చేయాలని జిల్లా ఇన్‌ఛార్జిలకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. అలానే గెలుపు కోసం అనుసరించే ప్రణాళికలను కూడా సిద్ధం చేయాలని సూచించారు. ఇక్కడ బీసీ అభ్యర్థిని రంగంలోకి దించుతారా? లేదా ఓసీకి అవకాశం ఇస్తారా? అన్నది ఇంకా క్లారిటీ లేదు. బీసీ కోటాలో అంజాన్ కుమార్ యాదవ్, నవీన్ యాదవ్, బొంతు రామ్మోహన్ రేసులో ఉన్నారు. రెడ్డి కోటలో సీఎస్ రెడ్డి, రంజిత్ రెడ్డిలు ఉన్నారు.

## సొంతూళ్లకు బయలుదేరిన నగరప్రజలు

మొదటిపేజీ తరువాయి
దసరాకి ప్రత్యేకంగా 7754 బస్సులను ప్రయాణికుల కోసం ఏర్పాటు చేసింది. జేబీఎస్, ఎంజీబీఎస్‌తో పాటు ఆరంఘర్, ఎల్బీ నగర్, ఉప్పల్ వంటి రద్దీ ప్రాంతాల్లో తాత్కాలిక బస్ స్టాండ్‌లను ఆర్టీసీ అధికారులు ఏర్పాటు చేశారు. గతంలో పండగలకు జనాలు ఆర్టీసీ బస్సులలో కిక్కిరిసిన రద్దీతో వెళ్లాల్సి వచ్చేది. ఇప్పుడు పండగలకు అధిక సంఖ్యలో బస్సులను ఏర్పాటు చేయడంతో.. ప్రయాణికులు ప్రశాంతంగా జర్నీ చేస్తున్నారు. బస్సులు చాలా ఉండడంతో చాల మంది ప్రయాణికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇక 2013 జీవో ప్రకారమే పండగలకు అదనపు చార్జీలు వసూలు చేస్తున్నామని ఆర్టీసీ అధికారులు చెప్పారు. రిటర్న్ జర్నీ ఖాళీగా రావాల్సి వస్తుండటంతో.. చాలా మినిమం చార్జీలు వసూలు చేస్తున్నామని తెలిపారు. రేపే దసరా కాబట్టి ఇప్పటికే సగానికి పైగా సిటీ ఖాళీ అవ్వగా.. రాత్రికి మొత్తం ఖాళీ అయ్యే అవకాశం ఉంది.

## స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుతాం



తెలంగాణ రాష్టంలో స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కావడంతో.. రాష్టంలోని ప్రధాన పార్టీలన్నీ ఎన్నికలకు రంగం సిద్ధం చేశాయి. ఈ నేపథ్యంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. తమ పార్టీ బలహీనంగా లేదని, బలంగా ఉందని.. రానున్న స్థానిక ఎన్నికల్లో నెం.1గా నిలవబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు. రామచందర్ రావు స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్లపై అధికార పార్టీపై విమర్శలు చేశారు. ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్లు ఇచ్చే ఉద్దేశ్యం జీవోలో లేనందున 42 శాతం రిజర్వేషన్లకు తాము మద్దతు ఇస్తున్నామని ఆయన తెలిపారు.ఈ విషయంలో ప్రభుత్వం ముందు నుండి నాటకాలు ఆడుతోందని ఆయన అన్నారు. అలాగే గవర్నర్, బీజేపీ అడ్డుకుంటున్నాయని
ఆరోపించిందని, అయితే ఇప్పుడు జీవోను ఎలా జారీ చేశారని ఆయన ప్రశ్నించారు. ఈ జీవోను గతంలోనే ఇచ్చి ఉంటే సమస్య ఇంతవరకు వచ్చేది కాదని రామచందర్ రావు అభిప్రాయపడ్డారు. తమ పార్టీ ఎన్నికలకు పూర్తిగా సిద్ధంగా ఉందని రామచందర్ రావు ప్రకటించారు. స్థానిక ఎన్నికలపై కోర్టులకు వెళ్లిన వారికే ఆ విషయం తెలుసునని, తమకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో బీజేపీకి బలం బాగా పెరిగిందని, గత ఎన్నికల్లో ఓటింగ్ శాతం కూడా పెరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈసారి స్థానిక ఎన్నికల్లో తాము అత్యధిక స్థానాలు గెలుచుకుని నంబర్ వన్ పార్టీగా నిలుస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# ఉప్పరపల్లి గ్రామ ప్రజలకు రావణాసుర బొమ్మ దాతగా

● సమ్మిగౌడ్ ఫౌండేషన్ చైర్మన్ సమ్మయ్య గౌడ్ చిలువేరు

మహాబూబబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ అక్టోబర్ 01

మహాబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో యువత యూత్ క్లబ్ అనుబంధంగా గత 20 సంవత్సరాల నుండి గ్రామ ప్రజల ఆధ్వర్యంలో దసరా ఉత్సవాలలో భాగంగా రావణాసుర వధ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి కేసముద్రం మున్సిపాలిటీలోని సమ్మి గౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ తన వంతుగా రావణాసుర బొమ్మకు దాతగా నిలిచారు.. ఈ సందర్భంగా సమ్మి గౌడ్ ఫౌండేషన్ అధినేత సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ... గ్రామ ప్రజలంతా కలిసి దసరా



ఉత్సవాలను పురస్కరించుకొని చేస్తున్నటువంటి రావణాసుర వధ కార్యక్రమంలో నన్ను మీ కుటుంబ సభ్యునిగా భావించి మీతోపాటు భాగస్వామిని చేసినందుకు నాకు చాలా సంతోషంగా ఉందని ఆనందాన్ని వ్యక్తపరిచారు. అదేవిధంగా గ్రామ యువత యూత్ మాట్లాడుతూ... అన్నా మా గ్రామం నుండి మా యువత యూత్ అడిగిన వెంటనే స్పందించి దసరా ఉత్సవాలలో భాగంగా రావణ సుర వధ కార్యక్రమానికే కాదు మీరు మా గ్రామంలో పేదింటికి ఒక బిడ్డగా ఆడబిడ్డలకు అన్నగా యువతకు సోదరునిగా గ్రామ ప్రజలకు ఒక బిడ్డగా మీరు చేస్తున్నటువంటి సేవలు మరువలేనివని సమ్మి గౌడ్ ఫౌండేషన్ పట్ల వర్షం వ్యక్తం చేశారు.. ఈ కార్యక్రమంలో యువత యూత్ క్లబ్ అధ్యక్షులు తండా సంపత్, ఉపాధ్యక్షులు పలస రాకేష్,రావణాసుర ఉత్సవ కమిటీ అధ్యక్షులు ఎటురోజు పరిపూర్ణ చారి, ఉపాధ్యక్షులు తండా శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు కోమాకుల రమేష్, పబ్బతి సారంగం, శాగంటి రాములు, ముదురుకోళ్ల రమేష్, అడప రమేష్, ఎండి షబ్బీర్, ప్రవీణ్, శ్రీకాంత్, గంట రవి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# మానుకోట జిల్లా సాయుధ దళ కార్యాలయంలో ఆయుధ పూజ మరియు వాహన పూజ నిర్వహించిన

● ఏ.ఆర్ డిఏస్పీ శ్రీనివాస్, విజయప్రతాప్, టౌన్ డిఎస్పీ తిరుపతి రావు.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 01



మహబూబాబాద్ జిల్లా విజయదశమిని పునస్కరించుకొని జిల్లా కేంద్రంలోని సాయుధ దళ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పూజలో మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ఏ.ఆర్ డిఎస్పీలు శ్రీనివాస్,విజయప్రతాప్, టౌన్ డిఎస్పీ తిరుపతి రావు, ఎస్.బి ఇన్స్పెక్టర్ సత్యనారాయణ,రూరల్ సీఐ సరవయ్య,ఆర్.ఐలు అనిల్, సోములు, భాస్కర్, నాగేశ్వర్రావు, అధికారులు సిబ్బంది తొ పాల్గొని ఆయుధలకు మరియు వాహనలకు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా డిఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో ప్రతి సంవత్సరం దసరా పండగ ముందు ఆయుధ పూజ నిర్వహించడం సంప్రదాయంగా వస్తుందని, చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా విజయదశమి పండుగను జరుపుకోవడం జరుగుతుందని అన్నారు, సమాజంలో చెడును పారద్రోలేందుకు పోలీసు విభాగం నిరంతర కృషి చేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ తరపున పోలీస్ సిబ్బందికి, ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# అమ్మవారికి నారికేల అభిషేకం చండీ హెూమం

కోరుట్ల నియోజకవర్గం జనసముద్రం న్యూస్ అక్టోబర్ 01

మెట్ పల్లి పల్లిదేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మెట్ పల్లి పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఈరోజు వాసవి దేవాలయంలో అమ్మవారి ఉత్సవ విగ్రహానికి నరికేల (కొబ్బరి నీరు) పంచామృతాలతో అభిషేకం అమ్మవారి కుంకుమ పూజ. నవగ్రహ పూజ. కుమారి పూజ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు అనంతరం నవరాత్రి చివరి రోజు మహార్నవమి సందర్భంగా చండీహెూమం నిర్వహించడం జరిగింది కార్యక్రమాల్లో ఆర్యవైశ్య మహాసభ జగిత్యాల జిల్లా అధ్యక్షులు మైలారపు లింబాద్రి లక్ష్మీ దంపతులు పట్టణ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు మైలారపు రాంబాబు సంతోషిని దంపతులు. జగిత్యాల జిల్లా టి యు డబ్ల్యూ జె



(ఐ జే యు) జిల్లా కార్యవర్గ సభ్యుడు బాసెట్టి హరీష్ స్రవంతి దంపతులు చకినం కేదారినాథ్ హిమవర్ష దంపతులు పుల్లూరి శ్రీనివాస్ ఉమరాణి దంపతులు పట్టణ ఆర్యవైశ్య సంఘ కార్యదర్శి ఎల్మీ రవి జ్యోతి దంపతులు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పుల్లూరినవీన్ మధు మిత దంపతులు చిట్టిమిల్లి శ్రీనివాస్ సురేఖ దంపతులు ఈ పూజ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది పట్టణ ఆర్యవైశ్య సంఘ ప్రముఖులు వివిధ వ్యాపార సంఘాలకు వివిధ ఆలయాల అధ్యక్ష కార్యదర్శి గా ప్రాతినిధ్యం వహిస్తున్న సందర్భంగా వారిని ఘనంగా సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా నాయకులు గంప శ్రీనివాస్. చాడ చంద్రకుమార్. పట్టణ ఆర్యవైశ్య సంఘ కోశాధికారి దొంతుల లక్ష్మీనారాయణ సంయుక్త కార్యదర్శి కొత్త నవీన్ సీనియర్ సిటిజన్ అధ్యక్షుడు మంత్రి అంజయ్య వాసవి దేవాలయం అధ్యక్షుడు చాడ సురేష్ వాసవి గార్డెన్ అధ్యక్షులు కోట కిరణ్ కుమార్ సంస్కృతిక శాఖ అధ్యక్షుడు చింత లవ కుమార్. చైతన్య నగర్ వాడకట్టు సంఘ అధ్యక్షుడు బండారు గోపి. వెలుగందుల జలంధర్ పాంపట్టి అమర్నాథ్. మహిళలు భక్తులు ఆర్యవైశ్య ప్రముఖులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్.డి.షానూర్ పాషా కు ఘనంగా పదవి విరమణ

సికింద్రాబాద్ జనసముద్రం న్యూస్ అక్టోబర్ 01




సికింద్రాబాద్ :-తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ రాణిగంజ్ డిపో ఎస్.డి.షానూర్ పాషా గారి పదవి విరమణ కార్యక్రమం గనంగా నిర్వహించడం జరిగినది ఇందులో ముఖ్యఅతిథిగా డిపో మేనేజర్ ఏ. శ్రీధర్ గారు, అసిస్టెంట్ మేనేజర్ మహమ్మద్ అలీ గారు, అసిస్టెంట్ మేనేజర్ సరిత గారు ,అసిస్టెంట్ మేనేజర్ గోవింద్ గారు , పాల్గొనడం జరిగినది డిపో మేనేజర్ శ్రీధర్ సార్ గారు మాట్లాడుతూ ఎస్ డి షానూర్ పాషా గారికి మీరు మా సంస్థలో ఒక భాగమై మీ జ్ఞానాన్ని అనుభవాన్ని మాతో కలిసి పంచుకున్నందుకు మీ ఎనలేని కృషికి సంత్సవ పట్ల మీ యొక్క అభిమానాన్ని కొని ఆడడం జరిగినది ,మహమ్మద్ యూసుఫ్, మహమ్మద్ రషీద్, మహమ్మద్ షఫీ ,నరేందర్ ,ఎన్ శీను, మహమ్మద్ హుస్సేన్ ,చంద్రమౌళి రామ్ చందర్, కేఎస్ బాబు, జి యాదగిరి, ఎస్ డి షానూర్ పాషా గారిని వారి యొక్క సేవలను వారు పదవి విరమణ తరువాత సుఖ సంతోషాలతో భోగభాగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని రాణిగంజ్ టీం రాణిగంజ్

# రమేష్‌నగర్‌లో అంగరంగ వైభవంగా శక్తి స్వరూపిణి దుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాలు

జనసముద్రం న్యూస్ కరీంనగర్ అక్టోబర్ 01

గోదావరిఖని రమేష్‌నగర్‌లో దుర్గా భవాని యూత్ ఆధ్వర్యంలో శక్తి స్వరూపిణి అమ్మ దుర్గా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ప్రతిరోజూ స్థానిక భక్తులు, దుర్గా భవాని యూత్ సభ్యులు కలిసి అమ్మవారికి నిత్యపూజలు, ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఉత్సవాలలో భాగంగా 30వ తేదీన చండీయాగం నిర్వహించగా, ఇందులో జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి మరియు విగ్రహ సేవకులు మంథేన వెంకటేష్ పాల్గొన్నారు. గత సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా విగ్రహ సేవకుడిగా సేవలు అందిస్తూ దుర్గా మాత పట్ల తన భక్తిని





చాటుకున్నారు. అదే రోజు దుర్గా భవాని యూత్ ఆధ్వర్యంలో సుమారు 300 మందికి అన్నప్రసాద వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి సుతారి లక్ష్మన్ బాబు, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంథేన వెంకటేష్, మాజీ కార్పొరేటర్ ఎండి ముస్తఫా, మాతంగి సునీత, వార్డు అధ్యక్షుడు మహేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వీరబోయిన రవియాదవ్, ధూళికట్ట సతీష్, పిరాల సంపత్, ఉప్పులేటి పర్వతాలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ అందరిపై ఉండాలని ప్రార్థించారు. విగ్రహ సేవకుడిగా సేవలు అందిస్తున్న మంథేన వెంకటేష్, దుర్గా భవాని యూత్ సభ్యులను నాయకులు ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం అన్నప్రసాద వితరణలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులయ్యారు.

# అమ్మవారి పూజా కార్యక్రమంలో పాల్గొన్న మధిర ప్రధాన ప్రెస్ క్లబ్ సభ్యులు.....

● కాంగ్రెస్ నాయకులతో కలిసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన బాలస్వామి, వినోద్..

జనసముద్రం న్యూస్ మధిర// ప్రతినిధి గద్దల కళ్యాణ్





జిలుగుమాడులోని గ్రామరాశి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహం వద్ద మధిర ప్రధాన ప్రెస్ క్లబ్ సభ్యులు అమ్మవారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు.. ఈ సందర్భంగా గ్రామరాశి ఉత్సవ కమిటీ సభ్యులు యన్నం కోటేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారులు అట్లూరి సాంబిరెడ్డి, ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శి పాగి బాలస్వామి, చేకూరి వినోద్,కోశాధికారి పల్లపోతు ప్రసాదరావు జర్నలిస్టులు దుబాసి రాజేష్, పసుపులేటి శ్రీనివాసరావు, రావూరి కృష్ణ ప్రసాద్,వేముల నవీన్, కోన నరసింహారావు,కోట వెంకట్,రమేష్,గద్దల కళ్యాణ్,మంద రామకృష్ణ, రామారావు తదితరులు పాల్గొన్నారు.

# హిమాయత్ నగర్ వయ తంగడిపల్లి వెల్లేప్రజలు పడుతున గోరు అవస్థలు

చేవెళ్ళ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ అక్టోబర్ 01

మొయినాబాద్ మున్సిపాలిటీ చిలుకూరు వార్డు పరిధిలో ఇటీవల కురిసిన వర్షాల కారణంగా చిలుకూరు చెరువు తూము నిండి అలుగు రహదారిపైకి చేరి, ప్రజలకు రాకపోకల్లో తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్న సమస్యను చేవెళ్ళ శాసనసభ్యులు శ్రీ కాలే యాదయ్య గారు ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. హిమాయత్ నగర్ వయ తంగడపల్లి రహదారి దెబ్బతినడంతో చుట్టూ ప్రక్కల గ్రామ ప్రజలకు రాకపోకలు ఇబ్బంది కలుగుతున్న సందర్భంగా అక్కడ చిలుకూరు చెరువు తూము నుండి అలుగు పోసి విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు మరియు స్థానిక ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య గారి దృష్టికి వచ్చింది.





వర్షాకాలం నేపథ్యంలో ఈ పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. స్థానిక శాసనసభ్యులు శ్రీ కాలే యాదయ్య గారు ఆ రహదారిని చిలుకూరు వార్డు వద్ద పర్యవేక్షిస్తున్న సమయంలో తన ఫామ్ హౌస్ కి వెళుతున్న మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి గారు ఆగడం జరిగింది ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలే యాదయ్య గారు ఇరిగేషన్ మరియు ఆర్ అండ్ బి శాఖాధికారులతో మాట్లాడి రహదారి మరమ్మతులు, చెరువు అలుగు నియంత్రణకు శాశ్వత పరిష్కారం చేపట్టాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. “ప్రజలకు ఇబ్బందులు కలిగించే సమస్యలు వెంటనే పరిష్కరించడం మన కర్తవ్యము. రాబోయే రోజుల్లో ఇలాంటి సమస్యలు మళ్లీ రాకుండా శాశ్వత చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖలను ఆదేశించాం” అని ఎమ్మెల్యే గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎంబిబిఎస్ లో సీటు సాధించిన మొండితోక దీపిక..........

జన సముద్రం న్యూస్ మధిర ప్రతినిధి//గద్దల కళ్యాణ్...




బోనకల్ మండలం ఆళ్లపాడుగ్రామానికి చెందిన మొండి తోక అబ్దుల్ సరూప కుమార్తె దీపిక ఈ సంవత్సరం జరిగినటువంటి నీట్ పరీక్షలో మంచిర్యాంకు సాధించి ఫాతిమా మెడికల్ కాలేజ్ కరీంనగర్ లో ఎంబీబీఎస్ సీట్ సాధించినందుకు ఆళ్లపాడుగ్రామంలోని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు . దీపిక నాన్నగారు ఒక సామాన్య ఉద్యమకారుడుగా గత కొన్నేళ్లుగా ఉద్యమంలో పనిచేసి కొన్ని సంవత్సరాలు క్రితం హైదరాబాదు నగరంలోని ఓ ప్రైవేట్ కంపెనీలో పనిచేస్తూ తన కూతుర్ని డాక్టర్గా చదివించాలని కోరికతో కష్టపడి చదివించాడు ఆయన కష్టం ఫలితంగా తన కూతురు ఎంబీబీఎస్ సీటు సాధించడానికి వారు ఎంతో గర్వపడుతున్నారు. అంతేకాకుండా మండలంలోని ఒక దళిత బిడ్డ ఎంబిబిఎస్ సీటు సాధించిందనిమండల ప్రజలు వివిధ రాజకీయ పార్టీ నాయకులుకూడా వర్షం వ్యక్తం చేస్తున్నారు.

# పారుపల్లి విమల గారి పార్థివ దేహానికి నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

జన సముద్రం న్యూస్ మధిర ప్రతినిధి// గద్దల కళ్యాణ్ .

మండల కాంగ్రెస్ పార్టి నాయకులు పారుపల్లి విజయ్ కుమార్ గారి తల్లిగారైన పారుపల్లి విమల గారు దివంగతులయ్యారు కావున వారి పార్థివ దేహానికి మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, రంగా హనుమంతరావు, కర్నాటి రామారావు,



నిడమనూరు వంశీకృష్ణ, చిలువేరు బుచ్చిరామయ్య, జింకల కోటేశ్వరరావు మొదలగు వారు నివాళు లర్పించారు మరియు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు

# కారు బీభత్సం.. తప్పిన పెను ప్రమాదం

జనసముద్రం న్యూస్ కరీంనగర్ అక్టోబర్ 01

కరీంనగర్ మండలం అలుగునూర్లోని కాకతీయ బార్ వద్ద బుధవారం ఓ కారు బీభత్సం సృష్టించింది. కుక్కను తప్పించబోయిన కారు పక్కనే ఉన్న బారికేడ్లను ఢీకొట్టింది. ఈ ఘటనలో కారు ముందు భాగం దెబ్బతినగా డ్రైవర్కు పెను ప్రమాదం తప్పింది. అతివేగం వల్లే ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. పగటిపూట ఇలాంటి ప్రమాదాలు తరచూ జరుగుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



# కవ్వాల ఇందురు పోచమ్మకు ఘనంగా పూజలు నిర్వహించిన ఆదిమ ఆదివాసులు

ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ అక్టోబర్ 01

ఖానాపూర్ నియోజకవర్గంలోని జన్నారం మండల కేంద్రం లోని కొత్తపేట (కొలాం గూడ) ఆదిమ కొలం గిరిజనులు దసరా పండుగకు ఒకరోజు ముందుగా ఇందురు పోచమ్మ,ఆలయం వద్ద రకరకాల నైవేద్యాలు డప్పు తుడుం వాయుదాలతో కొలంగూడ గిరిజన వాసులు.ఇందురా పోచమ్మకి దర్శనం చేసుకుని నైవేద్యాలు ప్రసాదాలు సమర్పించారు.యావత్ భారత తెలంగాణ రాష్ట్రంలో ఆదిమ ఆదివాసీ కొలం సమాజ తరతరాల నుండి వచ్చినట్టు వంటి సంస్కృతి సంప్రదాయాలను ఏనాటికి మరువకూడదని అని గ్రామ పెద్దలు అన్నారు. పటేల్, దేవరీ, మహాజన్ పెద్దలతో అక్కలు,



అమ్మలు, అన్నలు, చెల్లెలు, తమ్ముళ్ళు ఈ కొత్తరోజుల నుండి సుఖసంతోషాలతో ఉండాలని ఆయన తెలిపారు.దసరా పండుగ సందర్భంగా సమావేశం అయిన తెలంగాణ రాష్ట్ర కొలం సంఘం మంచిర్యాల జిల్లా ఉపాధ్యక్షులు భీమ్ రావు,తెలంగాణ రాష్ట్ర పివిటీజి ఐక్యవేదికలో కొలాం సంఘ రాష్ట్ర ప్రచార కార్యదర్శులుగా ఉన్నారు .గ్రామ పెద్దలు కొడప ముత్తు పటేల్,దేవరీ కొడప చిన్న మాన్కు,మడవి జాడు,కోవా సోనేరావు,కొడప ఆనంద్ రావు,సిడం రామారావు టేకం రుక్మబాయి,కోవా మానికి బాయి,ఆత్రం నాగిబాయి గ్రామ కొలాంగూడ ఆదివాసులు అందరూ కలిసి అమ్మవారినీ పుణ్యక్షేత్ర పూజలు నిర్వహించారు.అనంతరం సదాపూర్వక వందనం రాం రాం తెలియజేశారు...

# ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,

జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 1 2025:

వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రజా సంక్షేమం కొరకు పూర్తిస్థాయి ఏర్పాట్లు చేయడం జరుగుతుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని భీమారం మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వార్డులు, రిజిస్టర్లు, మందుల నిల్వలు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని



తెలిపారు. వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ ప్రభుత్వం అన్ని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అన్ని సదుపాయాలు కల్పించి మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. సీజనల్ వ్యాధుల వ్యాప్తిని నియంత్రించే విధంగా పాటించవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటిస్తూ ఎల్లవేళలా అందుబాటులో ఉండి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. అనంతరం భీమారం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి కొనసాగుతున్న అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించారు. విద్యారంగ అభివృద్ధి దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, అన్ని ప్రభుత్వ పాఠశాలలో త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు, ప్రహరీ గోడ ఇతర సదుపాయాలను కల్పించి నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని తెలిపారు. అదనపు గదుల నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కొమరం భీమ్ వర్ధంతికి ఘనమైన ఏర్పాట్లు

- సిఎం రేవంత్ రెడ్డిని కలిసి ఆహ్వాన పత్రిక అందచేసిన ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్

ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ అక్టోబర్ 01

ఆదివాసీ గిరిజన వీరుడు కొమరం భీమ్ వర్ధంతి ఈ నెల 7వ తేదీన కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలోనీ కేరమేరి మండలం జోడేఘాట్ గ్రామంలో ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ తెలిపారు. బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసిన ఎమ్మెల్యే కొమరం భీమ్ వర్ధంతి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రావాలని ఆహ్వాన పత్రిక అందజేసి కార్యక్రమ నిర్వహణ గురించి వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆదివాసీ గిరిజన సంక్షేమం కోసం



కొమరం భీమ్ చేసిన పోరాటం చరిత్రాత్మకం అని అలాంటి మహనీయుని పోరాట పటిమ భవిష్యత్ తరాలకు ఆదర్శం అని అన్నారు. అలాంటి యోధుడి వర్ధంతి ఘనముగా నిర్వహించుకోవడం మనఅందరి బాధ్యత అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా తెలియజేసినట్టు తెలిపారు. వర్ధంతి సమావేశాల కొరకు షెడ్ నిర్మాణం, జాతీయ రహదారిపై 6 కిమీ ల రోడ్ పై అనుమతుల కొరకు సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి



రేవంత్ రెడ్డి అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్టు ఎమ్మెల్యే తెలిపారు.ఖానాపూర్ మున్సిపాలిటీ అభివృద్ధి కోసం 15 కోట్లు రూపాయలు, ఐటిడిఎ భవన నిర్మాణనికి 15 కోట్లు రూపాయలు నిధులు మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినట్టు ఎమ్మెల్యే తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొమరం భీమ్ మనువడు కుంరం సోనేరావ్, జైనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ విశ్వనాథ్,భీమ్ హుస్తవ కమిటీ చైర్మన్ కుంరం లాల్షావ్, మాజీ ఎంపీపీ మిధునం తదితరులు పాల్గొన్నారు.

# లక్కిరెడ్డిపల్లిలో టీడీపీ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

- కొత్తగా పార్టీలో చేరిన వారిని కలుపుకుపోవాలి
- కార్యకర్తలు కసిగా పనిచేసి రాబోయే ఎన్నికల్లో మనమే గెలవాలి
- మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ అక్టోబర్1

బుధవారం రోజు మధ్యాహ్నం మండలంలో జరిగిన టిడిపి నాయకులు కార్యకర్తలు సమీక్ష సమావేశంలో భాగంగా మండల నాయకులు, కార్యకర్తల సమావేశంలో దిశా నిర్దేశం చేసి, రాబోయే రోజులలో టిడిపి పార్టీని బలోపేతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చిన రాష్ట్ర



రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి .. ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వానికి మన ప్రభుత్వానికి వ్యత్యాసం ప్రజలకు తెలియజేయాలని మనమిచ్చే తల్లికి వందనం, పెంచిన పెన్షన్లు, రైతు భరోసా రోడ్ల అభివృద్ధి గురించి, ముఖ్యమంత్రి సహాయనిధి గురించి, ఆడవారికి ఉచిత బస్సు, ఆటో వాళ్లకి ఇచ్చేటటువంటి డబ్బులు మీ మీ గ్రామాల్లో ప్రజలకు తెలియజేయాలని సూచించాడు వేంపల్లి రాయచోటి హైవే రోడ్డు ఎన్నికలకు క్రితం అద్వానంగా ఉండేదని ఇప్పుడు కాంట్రాక్టర్ తో మాట్లాడి వేసినటువంటి రోడ్డు ఎలా ఉందో ప్రజలే గమనించాలని తెలియజేశాడు రాబోయే ఎన్నికైన ఏ గ్రామమైన టిడిపి జెండాను ఎగరవేయాలని కార్యకర్తల కసిగా పనిచేయాలని



సూచించాడు శక్తి వంచన లేకుండా ఉదయం 6 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు ప్రజల్లోనే ఉంటున్నానని ప్రజల సమస్యలను తీరుస్తున్నానని తెలియజేశాడు మంత్రి సోదరుడు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ లక్కిరెడ్డిపల్లె ప్రాంతంలో ఉన్నటువంటి నాయకులు కార్యకర్తలు చాలా కష్టపడి పని చేస్తారని కొత్తగా వచ్చేటటువంటి నాయకులను కార్యకర్తలను కూడా కలుపుకొని పోయి పనులు చేయాలని తెలుగుదేశం నాయకులకు కార్యకర్తలకు సూచించాడు ఈ కార్యక్రమంలో మండల టిడిపి, కూటమి నాయకులు, మండిపల్లి అభిమానులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు....

# తొందరపడి ధవతులు చేయకండి

షాబాద్ మండలం హయతాబాద్ జనసముద్రం న్యూస్ అక్టోబర్ 01




సర్పంచ్ అభ్యర్థులు డబ్బులు ఖర్చు పెట్టకండి.. ఈ ఎన్నికలు ఇప్పుడే ఉండక పోవచ్చు తొందరపడి దసరాకు దావత్‌లు ఇవ్వకండి స్థానిక ఎన్నికలపై బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ సంచలన వ్యాఖ్యలు. లీగల్‌గా చెల్లుబాటు కాని ఎన్నికలతో జాగ్రత్తగా ఉండాలి. ఇది రాజ్యాంగబద్ధంగా లేదని కోర్టు కొట్టేస్తే పరిస్థితి ఏంటి మహారాష్ట్ర తరహాలో ఎన్నికలు చెల్లుబాటు కాకపోతే పరిస్థితి ఏంటి బీసీలకు 42% రిజర్వేషన్ల పేరుతో రేవంత్ సర్కార్ డ్రామాలు ఆడుతుంది. మహారాష్ట్రలో స్థానిక ఎన్నికలు జరిగిన తర్వాత హైకోర్టు ఎన్నికలు రద్దు చేసింది.. ఎన్నికల్లో ఖర్చుపెట్టిన అభ్యర్థులు తీవ్రంగా నష్టపోయారు అందుకే జాగ్రత్త పడాలి అని లోకల్ లీడర్ అంటునారు.

# రావణ దహన ఏర్పాట్లను ట్రాఫిక్ సిఐ తో పరిశీలించిన నేరేడుమెట్ సీఐ సందీప్ కుమార్...

మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 01



గురువారం దసరా పండుగ సందర్భంగా మల్కాజిగిరి నియోజకవర్గం, నేరేడుమెట్ లో గల అన్నపూర్ణ సమేత శ్రీ కాశీ విశ్వనాథ పరిసరాల్లో శ్రీ కలాభారతి కల్చరల్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించనున్న రావణ దహన కార్యక్రమాల ఏర్పాట్లను బుధవారం నేరేడు మెట్టు సీఐ సందీప్ కుమార్, ట్రాఫిక్ సీఐ నరసింహ, ఎస్సై రమేష్ , ఆలయ కమిటీ సభ్యులతో పాటు స్టేషన్ సిబ్బందితో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా సిఐ సందీప్ కుమార్ మాట్లాడుతూ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, జాగ్రత్తలు తీసుకొని రావణ దహన కార్యక్రమాన్ని ప్రశాంతంగా నిర్వహించాలని నిర్వాహకులకు సూచించారు.

# తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు నిలయం సద్దుల బతుకమ్మ

మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 01



సద్దుల బతుకమ్మను పురస్కరించుకొని గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని గోపాల్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి గోపాల్ నగర్ కాలనీలో ఏర్పాటుచేసిన సద్దుల బతుకమ్మకు మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి సతీమణి మర్రి మమతారెడ్డి గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సద్దుల బతుకమ్మ ఆడి పాడారు. అనంతరం మర్రి మమతారెడ్డి మాట్లాడుతూ బతుకమ్మ వేడుకలు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు నిలయాలుగా నిలుస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపాల్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులతోపాటు మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు

# ముస్తాబు అవుతున్న గౌతమ్ నగర్ రావణాసురుడు



మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 01

అక్టోబర్ 2వ తేదీన ముస్తాబు అవుతున్న గౌతమ్ నగర్ రావణాసురుడులి జరగనున్న రామలీల దసరా ఉత్సవాల్లో ప్రజలు పెద్దఎత్తున పాల్గొనాలని శ్రీనివాసు ముదిరాజ్ పిలుపునిచ్చారు

# కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన జర్నలిస్ట్ యూనియన్ నాయకులు

జనసముద్రం న్యూస్ అక్టోబర్ 1



రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన హరితని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం నాయకులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు రాష్ట్ర ఉపాధ్యక్షులు జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా ప్రధాన కార్యదర్శి సామల గట్టు, ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అజీమ్ కోశాధికారులు అందే దేవేందర్ సయ్యద్ కలీం పోతుల గాంధీ బాబు పంజాబ్ సంపత్ కుమార్ లతో పాటు జర్నలిస్టులు పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు అనంతరం మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లాలోని అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు అక్రిడేషన్ కార్డులు హెల్త్ కార్డుల అంశాల పరిష్కారం కోసం కృషి చేస్తానని కలెక్టర్ ఎం హరిత అన్నారు ఈ కార్యక్రమంలో తంగళ్ళపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు శ్రీనివాస్ కార్యవర్గం ఎల్లారెడ్డిపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సంపత్ కుమార్, పోతుల గాంధీబాబు ఏర్పుల నారాయణ ఇల్లంతకుంట ప్రెస్ క్లబ్ అధ్యక్షునితో పాటు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు

# లక్కిరెడ్డిపల్లి మార్కెట్ యార్డ్ ను సందర్శించిన మంత్రిమండపల్లి

- మంత్రిని సన్మానించిన మార్కెట్ చైర్మన్ షఫీ నాయక్

**లక్కిరెడ్డిపల్లె జనసముద్రం న్యూస్ అక్టోబర్ 1**





లక్కిరెడ్డిపల్లి నుండి రామాపురం వెళ్లే దారిలో ఉన్నటువంటి మార్కెట్ యార్డ్ ను రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండపల్లి రాంప్రసాద్ రెడ్డి సందర్శించాడు ఆయనను గజమాలవేసి దుశ్యాలతో సత్కరించాడు నూతనంగా ఎంపికైనటువంటి మార్కెట్ యార్డ్ చైర్మన్ డాక్టర్ ఎస్ ఎం డి సెపినాయక్ మంత్రిగారు మాట్లాడుతూ ప్రజలకు, రైతులకు అందుబాటులో ఉంటూ తక్కువ డబ్బుల లో సజ్జలు పంపిణీ కార్యక్రమం చేయడం అభినందనీయమని అన్నాడు అలాగే ప్రజలకు కావలసినటువంటి ధాన్యాలను అందుబాటులోకి తీసుకురావాలని రైతులు పండించిన పంటలను కొనుగోలు చేయాలని అలాగే ఈ నెల 7వ తేదీ మంగళవారం జరిగేటటువంటి జీవాల సంతను చుట్టుపక్కల మండలాల ప్రజలందరూ కూడా ఉపయోగించుకోవాలని తెలియజేశాడు లక్కిరెడ్డిపల్లె మార్కెట్ యార్డ్ నందు సుశాలమైన స్థలం ఉందని, పచ్చని పెద్ద చెట్లు కూడా ఉన్నాయని తెలుపుతూ అలాగే జీవాలకు నీరు అందుబాటులోకి తీసుకురావాలని చైర్మన్ కు సూచించాడు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం కార్యకర్తలు నాయకులు మండిపల్లి అభిమానులు షఫీ నాయక అభిమానులు పాల్గొన్నారు

# బోనకల్ మండలం ముష్టికుంట్ల సమీపంలో ఆర్టీసీ బస్సు డ్రైవింగ్ చేస్తుండగా డ్రైవర్ కు ఫిట్స్..



**జన సముద్రం న్యూస్ ప్రతినిధి//గద్దల కళ్యాణ్...**

బస్సు ను చాకచక్యంగా ఆపిన డ్రైవర్... తప్పిన ప్రమాదం.. హుటా హుటిన 108 లో ఆసుపత్రికి తరలింపు. బస్సు బోనకల్ నుంచి ఖమ్మం వెళ్తుండగా ఘటన.

# టీచర్స్ కాలనీలో సరస్వతి దేవాలయం కమిటీ వారు ఆధ్వర్యంలో శక్తి స్వరూపిణి అమ్మ దుర్గాదేవి శరన్న రాత్రి ఉత్సవాలు

**జనసముద్రం న్యూస్ అక్టోబర్ 2 సూర్యాపేట జిల్లా**



హుజూర్నగర్ నియోజకవర్గ రిపోర్టర్ అలవాల రవి హుజూర్నగర్ పట్టణంలోని టీచర్స్ కాలనీలో జ్ఞానసరస్వతి దేవాలయ కమిటీ వారిఆధ్వర్యంలో అమ్మ దుర్గ భవాని అమ్మవారిని ఆటపాటలతో కోలాటాలతో మేళ తాళాలతో ఊరేగింపుగా ఘనంగా నిర్వహించినారు ఈ కార్యక్రమంలో వార్డు మాజీకౌన్సిలర్ బెల్లంకొండ శీను సరస్వతి దేవాలయ కమిటీ అధ్యక్షురాలు పి లక్ష్మమ్మ ఉపాధ్యక్షురాలు శ్రీలత అప్పారావు టీచర్స్ కాలనీ డెవలప్మెంట్ అధ్యక్షులు తాటి ప్రభాకర్ రెడ్డి కార్యదర్శి ఎమ్మెస్సార్ మాజీ కౌన్సిలర్ బెల్లంకొండ శ్రీనివాస్ లలిత. పి గురువమ్మ అనంతరెడ్డి చంద్రమౌళి ధర్మారావు బి శ్రీనివాస్ అప్పి రెడ్డి కర్ణ శ్రీనివాస్ భవాని కే కవిత గోకుల చంద్రకళ దుర్గ ఏ శిరీష ఉమా రమణి జానకి వెడ్స్ శ్రీనివాస్ శ్రీకాంత్ రెడ్డి బి రామచంద్రం రంగారెడ్డి అర్వపల్లి డి నరేందర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# మహిషాసురుమర్దిని గా కుంకుళ్ళమ్మ

**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా అక్టోబర్ 1 ద్వారకాతిరుమల ప్రతినిధి.**



ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఉపాలయమైన కుంకుళ్ళమ్మ వారి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ఎంతో ఘనముగా జరుగుతున్నాయి. బుధవారం ఉదయ కుంకుళ్ళమ్మ వారు మహిషాసురమర్ధిని గా భక్తులకు దర్శనమిస్తున్నారు. అష్టభుజాలతో సింహ వాహనంపై అమ్మవారు కొలువు తీరారు. అలంకారంలో అమ్మవారిని దర్శించు కోవడానికి భక్తులు పోటెత్తారు. నవ అవతారాల్లో మహిషాసురమర్ధిని ని మహోగ్రరూపంగా భావిస్తారు. మహిషాసురుని సంహరించిన అశ్వయుజ శుద్ధ నవమిని 'మహర్నవమి' గా జరుపుకుంటారు. సింహవాహనాన్ని అధిష్టించి ఆయుధాలను ధరించిన చండీ సకల దేవతల అంశలతో మహాశక్తి స్వరూపంగా దర్శనమిస్తుంది. ఈ తల్లిని పూజిస్తే సకల దేవతల అనుగ్రహం కలుగుతుంది, మహిషాసురమర్ధిని ఆరాధన వల్ల భయాలన్నీ తొలగిపోతాయి, సర్వకార్యాల్లో విజయం సిద్ధిస్తుంది. దేవీ నవరాత్రులలో అత్యుగ్ర రూపము మహిషాసుర మర్ధినీ దేవి. ఆశ్వయుజ శుద్ధ నవమి రోజున అమ్మ మహిషాసురమర్ధినిగా అవతరించి దుష్ట శిక్షణ శిష్ట రక్షణ చేసినది. ధర్మ విజయమునకు సంకేతముగా ఆశ్వయుజ శుద్ధ నవమి రోజును మహర్నవమిగా భక్తులు ఉత్సవము జరుపుకుంటారు. సింహ వాహనమును అధిష్ఠించి ఆయుధములను ధరించిన అమ్మ సకల దేవతల అంశలతో మహాశక్తి రూపములో దర్శనమిస్తుంది. మహిషాసురుడనే రాక్షసుడను సంహరించిన అమ్మను మహిషాసురమర్ధినీ దేవిగా పూజిస్తే శత్రుభయములు తొలగిపోయి సకల విజయములు కలుగుతాయి. ఈ అమ్మను పూజిస్తే సకల దేవతలను పూజించిన ఫలితము లభిస్తుంది అని ఆలయ ప్రధాన అర్చకులు భైరవ స్వామి వివరించారు. ఉదయం ఆలయ యాగశాలలో పండితులు చండీ హోమము నిర్వహించారు. అమ్మవారికి విశేష కుంకుమార్చనలు చేశారు. అధిక సంఖ్యలో భవానీలు ,గ్రామస్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

# బతుకమ్మ సంబరాలు



**జన సముద్రం న్యూస్ చిన్న శంకరంపేట మండలం అక్టోబర్ 1 మెదక్ జిల్లా**

చిన్న శంకరంపేట మండలంలోని గజగట్లపల్లి గ్రామంలో సద్దుల బతుకమ్మ సంబరాలు అంబరాన్నీ అంటాయి. రంగురంగుల పూలతో బతుకమ్మను పేర్చి మహిళలు సంప్రదాయ దుస్తులను ధరించి బతుకమ్మ సంబరాలలో పాల్గొన్నారు.

# సుందరయ్య నగర్ కాలనీలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు నిర్వహించారు

**ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ అక్టోబర్ 01**





జన్నారం మండల కేంద్రంలోని పొనకల్ గ్రామ పంచాయతీ పరిధిలో సుందరయ్య నగర్ కాలనీలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ముందుగా తీరొక్క పూల తో బతుకమ్మను పేరించి బతుకమ్మ భావి వద్దకు తీసుకొని వచ్చి బతుకమ్మ ఆటపాటలతో సుమారుగా నాలుగు గంటలు ఆడుకొని దగ్గర్లో ఉన్న వాగులో నిమజ్జనం చేసి వదిలారు. గౌరమ్మ తో ముత్తయిదు ఆడపడుచులు ఒకరికొకరు వాయినాలును పంచుకొని బతుకమ్మ తిరుగు ఆటపాటలతో సంతోషంగా నిర్వహించుకున్నారు ఈ కార్యక్రమంలో శనిగారపు నిరోషా, సహారా, మదిరే రాఘవి, ముమ్మాడి పావని, మేఘన, మనీషా, పాటుకూటు మంజుల, ఇంధన్ పెల్లి సత్తవ్వ, సంధ్య, మదిరే వర్షిని, హేమలత, కొమిరె మల్లీశ్వరి, దుమ్మల్ల స్వప్న పాల్గొన్నారు

# ఎస్పీ చొరవతో కువైట్ నుండి సురక్షితంగా స్వగ్రామానికి చేరుకున్న బాధితురాలు..

**రాయచోటి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 1**



మొలకలచెరువు మండలానికి చెందిన బత్తల నాగవేణి కువైట్‌లో అనారోగ్యంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. బాధితురాలి తమ్ముడు హరి ఫిర్యాదు చేయగానే, లిజిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ వెంటనే చర్యలు చేపట్టారు. ఏజెంట్లను విచారించి, అధికారులతో సమన్వయం చేసి బాధితురాలిని స్వదేశానికి రప్పించారు.బాధితురాలు నాగవేణి, ఆమె తమ్ముడు ఎస్పీ గారికి కృతజ్ఞతలు తెలిపారు.

**విదేశీ ఉద్యో గుల కోసం ఎస్పీ గారి ముఖ్య సూచనలు :**

ప్రభుత్వ అనుమతి పొందిన ఏజెంట్ల ద్వారానే ప్రయాణం చేయాలి. అనుమానాస్పద దళారులను నమ్మరాదు. పాస్‌పోర్ట్, వీసా, కాంట్రాక్ట్ పత్రాల కాపీలు కుటుంబ సభ్యుల వద్ద తప్పనిసరిగా ఉంచాలి. ఇబ్బందులు వచ్చిన వెంటనే ఇండియన్ ఎంబసీ/కాన్సులేట్ లేదా అన్నమయ్య జిల్లా పోలీసులను ?౦91 8688830014? సంప్రదించాలి. కుటుంబ సభ్యులతో ఎల్లప్పుడూ సంబంధం కొనసాగించాలి. "విదేశాల్లో ఉపాధి కోసం వెళ్ళే వారు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలి. ప్రజల సురక్షిత జీవనం కోసం అన్నమయ్య జిల్లా పోలీసులు ఎల్లప్పుడూ అండగా ఉంటారు." అని లిజిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ పేర్కొన్నారు.

# అమ్మవారి పూజా కార్యక్రమంలో పాల్గొన్న మధిర ప్రధాన ప్రెస్ క్లబ్ సభ్యులు.....

- కాంగ్రెస్ నాయకులతో కలిసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన బాలస్వామి, వినోద్..

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర అక్టోబర్ 01,**



జిలుగుమాడులోని గ్రామరాశి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహం వద్ద మధిర ప్రధాన ప్రెస్ క్లబ్ సభ్యులు అమ్మవారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు.. ఈ సందర్భంగా గ్రామరాశి ఉత్సవ కమిటీ సభ్యులు యన్నం కోటేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారులు అట్లూరి సాంబిరెడ్డి, ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శి పాగి బాలస్వామి, చేకూరి వినోద్,కోశాధికారి పల్లపోతు ప్రసాదరావు జర్నలిస్టులు దుబాసి రాజేష్, పసుపులేటి శ్రీనివాసరావు, రావూరి కృష్ణ ప్రసాద్,వేముల నవీన్, కోన నరసింహారావు,కోట వెంకట్,రమేష్,గద్దల కళ్యాణ్,మంద రామకృష్ణ, రామారావు తదితరులు పాల్గొన్నారు.

# దుర్గమ్మా ప్రజలందరినీ చల్లంగా చూడవమ్మా... సుగవాసి ప్రసాద్ బాబు

**రాయచోటి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 1**





బుధవారం రాత్రి రాయచోటి పట్టణం కొత్తపేట రోడ్ ఠాగూర్ వీధి దగ్గర దసరా ఉత్సవాల సందర్భంగా ఏర్పాటుచేసిన దుర్గమ్మ విగ్రహం దగ్గర మహర్నవమి సందర్భంగా పూజ కార్యక్రమానికి శ్రీ కార్తికేయ దసరా ఉత్సవ కమిటీ సభ్యులు ఆహ్వానం మేరకు రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.ప్రసాద్ బాబు కి దసరా ఉత్సవ కమిటీ నిర్వాహకులు ఘన స్వాగతం పలికి ఆయన చేత పూజా కార్యక్రమాలు నిర్వహింపచేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అమ్మవారి దయతో అన్నమయ్య జిల్లా, రాయచోటి పట్టణంతో పాటు నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. దసరా ఉత్సవాలును భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహిస్తుండడం ప్రశంసనీయమంటూ కార్తికేయ దసరా ఉత్సవ కమిటీ ని ప్రసాద్ బాబు గారు అభినందించారు. ప్రజలందరూ సుభిక్షంగా, సంతోషంగా ఉండాలని ప్రసాద్ బాబు ఆకాంక్షించారు.

# ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణి" కార్యక్రమంలో పాల్గొన్న షేక్ జానీ

**జనసముద్రంన్యూస్, మాచర్ల, అక్టోబర్ 1**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ , మాచర్ల నియోజకవర్గ శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ఆదేశాల మేరకు మాచర్ల పట్టణంలోని 26వ వార్డు లో 01-10-2025 బుధవారం రోజున "ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ" కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ షేక్ జానీ భాష మరియు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# ఎంబీబీఎస్ సీటు సంపాదించిన డిండి విద్యార్థి

**జనసముద్రం న్యూస్ అక్టోబర్ 01: డిండి :-**




నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండల కేంద్రానికి చెందిన బాధమోని శ్రీనివాస్ గౌడ్ కుమార్తె దీక్షిత ఎంబీబీఎస్ సీటు సాధించారు. ఈ సందర్భంగా బుధవారం దీక్షిత మాట్లాడుతూ ఇటీవల జరిగిన మెడికల్ ఎంట్రన్స్ పరీక్షలో హైదరాబాద్ పటాన్చెరువులోని మహేశ్వర ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ లో సీటు సాధించినట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు,గ్రామస్తులు, బంధుమిత్రులు దీక్షిత కు శుభాకాంక్షలు తెలియజేశారు.

# నేటి నుంచి శ్రీవారి తిరు కళ్యాణోత్సవాలు.

● 6 న రాత్రి తిరుకళ్యాణం. 7 న రాత్రి రథోత్సవం.

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా అక్టోబర్ 1 ద్వారకాతిరుమల ప్రతినిధి.

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ఆశ్వయుజ మాస తిరు కళ్యాణోత్సవాలు నేటి నుండి తొమ్మిది వరకు నేత్రపర్వంగా జరగనున్నాయి . మొదటి రోజు స్వామివారి అమ్మవార్లను పెండ్లి కుమారుడు కుమార్తెలుగా అలంకరించి ఉత్సవాలు ప్రారంభమవుతాయని ఎస్ వి



సత్యనారాయణ మూర్తి తెలిపారు . ఆలయ తూర్పు రాజగోపురం ప్రాంతంలోని శ్రీ హరి కళాతోరణం వేదిక పై ఉదయం నుంచి రాత్రి వరకు పలు సాంస్కృతిక కార్యక్రమాలు జరగనున్నాయి. స్వామి వారు ఆలయం ముఖ మండపంలో రోజుకో అలంకారంలో భక్తులకు దర్శనమి స్తారు. ప్రత్యేక అలంకారాలలో 2 న మహావిష్ణువు అలంకారం. 3 న మురళీకృష్ణ అలంకారం. 4 న సరస్వతి అలంకారం. 5 న భూ వరాహ స్వామి అలంకారం. 6 న మోహిని అలంకారం. 7 న రాజమన్నార్ అలంకారం. 8 న వైకుంఠ నారాయణుడి అలంకారం. 9 న శయన మహావిష్ణువు అలంకార. ఉత్సవాలు సమయంలో నిత్యార్జిత కల్యాణాలు,ఆర్జిత సేవలు రద్దు చేస్తున్నట్లు ఈవో తెలిపారు. భక్తులు గమనించగలరు ఆయన కోరారు.

# దేశంలోనే అతిపెద్ద సంక్షేమ పథకం ఎన్టీఆర్ భరోసా పెన్షన్

● ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పేదలకు వర ప్రసాదాలు...

● తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ గూడా.నరసారెడ్డి....

ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో ప్రతినెలా 1వ తేదినే పంపిణీ జరుగుతున్న ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లు ప్రక్రియ దేశంలోనే అతిపెద్ద సంక్షేమ పథకం అని వింజమూరు మండలం తెలుగుదేశం పార్టీ కన్వీనర్ గూడా నరసారెడ్డి పేర్కొన్నారు.ఈ సందర్భంగా నరసారెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో అర్హులందరికీ ఠంచన్ గా పింఛన్లు అందజేయడం జరుగుతున్నదన్నారు. జిల్లాలో మెట్ట ప్రాంతమైన ఉదయగిరి నియోజకవర్గంలోని 8 మండలాలలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆదేశాలు మేరకు ప్రతినెలా 1వ తేదీ ఉదయం 6 గంటలకే ప్రభుత్వ శాఖల సిబ్బందితో కూటమి శ్రేణులు మమేకమై లబ్దిదారుల ఇంటింటికీ తిరిగి పింఛన్లు అందజేస్తున్నామన్నారు. ఈ క్రమంలో బుధవారం నాడు ఒక్క వింజమూరు మండలంలోనే దాదాపుగా 5558 మంది లబ్దిదారులకు 2కోట్ల



45 లక్షల 85 వేల 500 రూపాయల నగదును క్షేత్ర స్థాయిలో తిరిగి పంపిణీ చేయడం హర్షించదగిన పరిణామం అన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతి నెల ఒకటో తేదీనే ఇంటి వద్దకే పింఛన్లు అందజేస్తుండటం గొప్ప విషయమన్నారు. ఎన్టీఆర్ భరోసాతో నిరుపేదలకు, నిరాశ్రయులకు ఆర్థికంగా భరోసా చేకూరుతుందన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు అధికార పగ్గాలు చేపట్టిన వెంటనే పింఛను నగదును రూ.3వేలు నుండి రూ.4వేలకు పెంపు చేయడం,పింఛన్లు ప్రతినెల మొదటి తారీఖునే అందజేయడం పట్ల సర్వత్రా లబ్దిదారులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు.కూటమి ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఒకటో తేదీనే పింఛన్లు పంపిణీకి అధిక ప్రాధాన్యతనిస్తోందన్నారు.మొదటి రోజునే నూరు శాతం పింఛన్ల పంపిణీకి ఎన్డీయే కూటమి ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ వస్తోందని,ఈ క్రమంలోనే చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఎటువంటి ఆలస్యం లేకుండా పెన్షన్లను ఇంటింటికీ వెళ్లి పంపిణీ చేయిస్తున్నట్లు స్పష్టం చేశారు.సూపర్ సిక్స్ పథకాల హామీలు అన్నింటినీ దాదాపుగా అమలు పరుస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ప్రజలు జేజేలు పలుకుతున్నారని అన్నారు.ఇది మంచి ప్రభుత్వం అని ప్రజలు వేయినోళ్ల కొనియాడుతున్నారని,కూటమి ప్రభుత్వానికి ప్రజలు ఎల్లవేళలా అండగా నిలవనున్నారని గూడా నరసారెడ్డి తేల్చి చెప్పారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆధ్వర్యంలో ఉదయగిరి నియోజకవర్గంలో కూటమి అభ్యర్థులు ఘన విజయం సాధించడం తథ్యమని గూడా నరసారెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

# పెన్షన్లు పంపిణీ చేసిన సొసైటీ ఛైర్మన్ "చల్లా"

వింజమూరు గ్రామ పంచాయితీ పరిధిలో మజరా గ్రామమైన బొమ్మరాజు చెరువులో బుధవారం నాడు వింజమూరు ప్రాధమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం(సొసైటీ)ఛైర్మన్ చల్లా వెంకటేశ్వర్లు యాదవ్ లబ్దిదారులకు ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లు నగదును పంపిణీ చేశారు.ఈ సందర్భంగా చల్లా వెంకటేశ్వర్లు యాదవ్ మాట్లాడుతూ తమ స్వగ్రామంలో ప్రతినెలా 1వ తేదీన తమ స్వహస్తముల మీదుగా పెన్షన్లు అందజేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. తమ గ్రామంలో 30 మంది లబ్దిదారులకు దాదాపుగా 1లక్ష 26వేల రూపాయల నగదును ఉదయం 6 గంటల నుండే పంపిణీకి శ్రీకారం చుట్టామన్నారు. ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ సూచనలతో కూటమి నేతలు,కార్యకర్తలు ప్రతినెల 1వ తేదీన గ్రామ సచివాలయాల సిబ్బందితో



కలిసి పెన్షన్లు నగదును లబ్దిదారుల ఇళ్లకు స్వయంగా వెళ్లి అందజేస్తున్నారని వారికి అభినందనలు తెలిపారు.ప్రస్తుత పరిస్థితుల్లో రాష్ట్రం ఆర్థికంగా లోటు బడ్జెట్ లో ఉన్నప్పటికీ అమిత మేధో సంపత్తితో రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని సరిదిద్దుతూ మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్,యువ నాయకులు నారా లోకేష్ బాబులు రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తూ ఉన్నారన్నారు.ఈ నేపథ్యంలో ప్రజల సంక్షేమమే పరమావధిగా భావిస్తూ ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా సరే ప్రతి నెల ఒకటో తేదీనే ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లు పంపిణీ చేస్తున్నారని ప్రశంసించారు. ఎన్నికల హామీలో భాగంగా రాష్ట్రంలో సూపర్ సిక్స్ పథకాలను దిగ్విజయంగా అమలు చేశారని,ఈ ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు.ఈ క్రమంలో అభివృద్ధిలో మన రాష్ట్రమును దేశంలోనే అగ్రభాగాన నిలుపుతున్నారని కొనియాడారు. ఈ పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో 5వ గ్రామ సచివాలయం వెటర్నరీ అసిస్టెంట్ పి.వీరశేఖర్,పలువురు గ్రామ నేతలు పాల్గొన్నారు.

# ముగిసిన శిక్షణ

ఆత్మకూరు ఎస్ఆర్ జె డిగ్రీ కళాశాలలో నిర్వహించిన కబడ్డీ పోటీల్లో పాల్గొన్న 14 మంది క్రీడాకారులకు జిల్లాస్థాయిలో వారం రోజుల పాటు నిర్వహించిన శిక్షణ బుధవారం ముగిసింది. ఈ నెల 20, 21 తేదిల్లో ఆత్మకూరులో నిర్వహించిన కబడ్డి పోటీల్లో పాల్గొన్న ఎస్ఆర్ జె డిగ్రీ కళాశాల నుండి సుధీర్, కార్తీక్, హనీఫ్, దేవదత్త, రోహిత్, జెనాస్ కళాశాల నుండి ఏకనాథ్, హర్షవర్ధద్, వీఎస్ యు కళాశాల నెల్లూరు నుండి సంజీవయ్, వీఎస్ యు కావలి నుండి హరిబాబు, ఎంఎస్ఆర్ కావలి కళాశాల నుండి సతీష్, కెసిడీయస్ నుండి షాకీర్, శ్రీసాయి కళాశాల నుండి చిరంజీవి, జెబి కావలి కళాశాల నుండి భానుప్రకాష్, శ్రీ చైతన్య కళాశాల కావలి నుండి నవదీప్ లను శిక్షణకు ఎంపిక చేసి వారికి 25వ తేది నుండి అక్టోబర్ 1వ తేది వరకు శిక్షణ ఇచారు. ఈ క్యాంపుకు ఇన్ చార్జి సిరిమామిళ్ల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో రామిశెట్టి కృష్ణమూర్తి కోచ్ గా వ్యవహరించారు. శిక్షణ ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న వీయస్ యూనివర్సిటీ స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీ



వెంకట్రాయలు, క్యాంపు ఇన్చార్జి సిరిమామిళ్ళ వెంకటేశ్వర్లు క్రీడాకారులకు క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. క్రీడాకారులు క్రమశిక్షణతో, క్రమం తప్పని శిక్షణతో ఉన్నత క్రీడాకారులుగా తయారవుతారన్నారు. ఈ వారం రోజుల్లో క్రీడాకారులు ఎంతో ఉత్సాహంగా శిక్షణను పూర్తి చేసుకున్నారన్నారు. ఈ శిక్షణలో పిడులు పచ్చా తిరుపతయ్య, భీమతాటి రమణయ్య, ముని సహకరించినట్లు తెలిపారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేసిన లంక సత్యనారాయణ.

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా అక్టోబర్ 1 ద్వారకాతిరుమల ప్రతినిధి.



గోపాలపురం నియోజకవర్గ ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ఆదేశాల మేరకు బుధవారం ఉదయం నారాయణపురం పంచాయతీ గుళ్ళపాడు గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేసిన రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ ద్వారకాతిరుమల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు లంకా సత్యనారాయణ ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి మట్టా శ్రీనివాసరావు , మండల ఎస్సీ సెల్ కార్యదర్శి గోన్నూరి బాబురావు , గ్రామ పార్టీ అధ్యక్షులు కాళ్ల నాగేశ్వరరావు , గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి గోపి , ,గొన్నూరు వెంకటరావు , స్థానిక నాయకులు, సచివాలయం సిబ్బంది తదితరులున్నారు.

# 280వ బూత్ లో జరిగిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమం

జనసముద్రంన్యూస్, కారంపూడి, అక్టోబర్ 1



పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడి పట్టణంలోని 280వ బూత్ లో ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ నాగారపు రామకృష్ణ, కారంపూడి పట్టణ టిడిపి అధ్యక్షుడు బొమ్మిన శేషగిరి, చెన్నకేశవస్వామి ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ బి.లక్ష్మీ నారాయణ, టౌన్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కాల్వ పేరయ్య, టీడీపీ యువ నాయకులు ఎన్.వెంకటేష్ , కె.శివ, సచివాలయం సిబ్బంది పాల్గొని పెన్షన్లు అందజేశారు.

# బండారు రాములు అనే మహిళ కు పింఛను మంజూరు చేయించిన టిడిపి నాయకులు

జనసముద్రంన్యూస్, మాచర్ల టౌన్ , అక్టోబర్ 1



పల్నాడు జిల్లా మాచర్ల పట్టణం లోని 8వ వార్డు రూపలైన్ కాలనీ కి చెందిన బండారు రాములు అనే మహిళ భర్త మరణించి మూడు సంవత్సరాలు అవుతున్నా పెన్షన్ అందక ఇబ్బందులు పడుతుంది. ఈ విషయాన్ని గమనించిన మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి ఆదేశాల మేరకు, వార్డ్ నాయకులు చొరవతో సంబంధిత అధికారులను సంప్రదించి పెన్షన్ మంజూరు చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి ఎల్లప్పుడూ కృషి చేస్తారని తెలిపారు. ప్రజలకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలన్నీ అందేలా కృషి చేస్తామని అన్నారు. బండారు రాములు కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే కి మరియు వార్డ్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# శ్రీ మహాలక్ష్మి ఆలయంలో మహర్నమి వేడుకలు



మండలంలోని కోడూరు పంచాయతీ చెన్నపల్లిపాలెం గ్రామంలోని శ్రీ మహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో బుధవారం మహర్నమి పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ మహోత్సవం ఉభయకర్తలు మారం రెడ్డి, చిన్న బుజ్జి రెడ్డి, అపర్ణ, అశోక్, సుష్మిత, అనీష్ రెడ్డి, హర్షవర్ధన్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో వైభవంగా జరిగింది. అర్చకులు నాగరాజు స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తీన్మార్ బృందం విన్యాసాలు భక్తులను, స్థానికులను అలరించాయి. రాజకీయాలకు అతీతంగా ప్రతి వర్గానికి చెందిన ప్రజలు పాల్గొనడం విశేషం. ఈ వేడుకల్లో వేలపాలెం శ్రీనివాసులు రెడ్డి, పోలంరెడ్డి ప్రభాకర్ రెడ్డి, రామిరెడ్డి బాబా రెడ్డి, కావల్ రెడ్డి శ్రీనివాసులు రెడ్డి, మాజీ సర్పంచ్ ఊటుకూరు శ్రీనివాసులు, ఊటుకూరు అవినాష్, ముస్లిం నేతలు షేక్ అబూబక్కర్, షేక్ ఖాదర్ బాషా, వెంకన్నపాలెం సాగునీటి సంఘం అధ్యక్షులు చింత సీతారామయ్య, తెలుగుదేశం యువ నాయకులు చింతా సుమన్, కైలాసం రాజా, దేవా, కోడూరు వైకాపా నాయకులు శేషు, పామంజి దుర్గ, శ్రీరాములు, తాతయ్య, నరసింహులు, శంకర్, మల్లి గ్రామస్తులు సహా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# అబ్బురపరిచిన సూక్ష్మ మహా కాళీ రూపం

విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని సూక్ష్మ కళాకారుడు ఆలూరు రాము మహాకాళి రూపంలో తయారుచేసిన బొమ్మ పలువురుని అబ్బురపరిచింది. మనుబోలు గ్రామపంచాయతీ పరిధిలోని యాచవరం గ్రామానికి చెందిన ఆలూరు రాము పర్వదినాలని పురస్కరించుకుని ఆయా సందర్భాల్లో సూక్ష్మ కళారూపాలను తయారు చేయడం అందరికీ తెలిసిందే. దసరా శరణ రాత్రులు ముఖ్యమైన విజయదశమి నాడు మహాకాళి రూపంలో కొయ్యతో సుమారు ఒక సెంటీమీటర్ బొమ్మల్లో అన్ని ఆయుధాలతో తయారుచేసి విశేషంగా ఆకర్షించారు. దీంతో పలువురు ఆలూరు రామును అభినందించారు.



# అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం:
## నిరాదరణకు గురైన వృద్ధులను ఆదుకుంటున్న శేషు మాధవి సేవలకు అరుదైన గౌరవం

**గన్నవరం, అక్టోబర్ 01( జనసముద్రం న్యూస్ )**

వృద్ధులు ఇంటికి భారం కాదు, వృద్ధుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని కృష్ణా జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీ యం. నవీన్ అన్నారు. అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మచిలీపట్నం లో

నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. నిరాదరణకు గురైన వృద్ధుల సంరక్షణే ధ్యేయంగా 10 సంవత్సరాల నుండి విశేష సేవలందిస్తున్న బీ కే ఆర్ వృద్ధాశ్రమం చైర్మన్ కానూరి శేషు మాధవి ని ఈ సందర్భంగా ఆయన రాష్ట్ర ప్రభుత్వం తరపున సత్కరించి జ్ఞాపికను అందచేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృద్ధులను ఆదరించడం, సంరక్షించడం, సేవలందించడం లో బీ కే ఆర్ వృద్ధాశ్రమం అందరికి ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. 10 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న ఈ ఆశ్రమం ఎంతో మంది అనాథ వృద్ధులకు అండగా నిలిచిందని, ఇంత ఉత్తమ సేవలు అందిస్తున్న శేషు మాధవిని ఆయన ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో శేషు మాధవి మాట్లాడుతూ కుటుంబ సభ్యుల నిరాదరణకు గురై, ఎంతో మంది వృద్ధులు అనాధలుగామారుతున్నారని, అలాంటి వారి సంరక్షణ కోసమే ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి అకుంఠిత దీక్షతో ఆశ్రమాన్ని నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారిణి శ్రీమతి శ్రీదేవి , జిల్లా వృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు కామరాజు ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## శరన్నవరాత్రుల్లో అమ్మవారి అంశగా మెరిసిన చిన్నారులు: లిఖిత నాట్య వైభవం!





**గన్నవరం:అక్టోబర్ 1 ( జన సముద్రం న్యూస్)**

సాక్షాత్తు అమ్మవారి దర్శనం ముందుగానే కలిగింది అనే అనుభూతినిచ్చిన నాట్య ప్రదర్శన!

శరన్నవరాత్రులు అంటేనే అమ్మవారి పండగ. ఈ 11 రాత్రులు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమిచ్చే దుర్గమ్మను దర్శించుకునేందుకు లక్షలాది మంది ఆలయాలకు క్యూ కడతారు. అయితే, ఈ సంవత్సరం పలు దేవాలయాల్లో అమ్మవారి దర్శనార్థం వచ్చిన భక్తులు, అమ్మవారిని చూసే కన్నా ముందే అపురూపమైన కళాదర్శనం చేసుకుని పులకించిపోయారు. ఆ కళాకారిణి మరెవరో కాదు, చిన్నారి లిఖిత. శరన్నవరాత్రులను పురస్కరించుకుని పలు దేవాలయాల్లో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో లిఖిత ఇచ్చిన నాట్య ప్రదర్శన భక్తుల మనసులను దోచుకుంది. ఆమె నృత్యంలో ఒలికిన భక్తిభావం,అద్భుతమైన హావభావాలు, లయబద్ధమైన నర్తనం చూసిన వారందరూ సాక్షాత్తు ఆ చిన్నారి దేవి రూపంలో అమ్మవారే తమకు దర్శనమిచ్చిందా అనేంతగా మైమరిచిపోయారు.

అమ్మవారి రూపాలను, ఘట్టాలను కళ్లకు కట్టినట్టుగా, ప్రతి భంగిమలోనూ అమ్మవారి దివ్య తేజస్సు ఉట్టిపడేలా లిఖిత ప్రదర్శన ఇచ్చింది. ఆమె నాట్యం చూసి భక్తులు “ఆలయంలో అమ్మవారిని దర్శించుకోవడానికి వెళ్తున్నాము అనుకున్నాము, కానీ ఈ చిన్నారి నృత్యంలోనే మాకు ముందుగా అమ్మవారి దర్శన భాగ్యం కలిగింది” అంటూ ప్రశంసించారు.

చిన్నారి లిఖిత ఇచ్చిన ఈ అపూర్వ నాట్య ప్రదర్శన శరన్నవరాత్రి ఉత్సవాలకు మరింత శోభను తీసుకొచ్చి, వేలాది మంది భక్తుల హృదయాల్లో చిరస్మరణీయంగా నిలిచిపోయింది.

## ముఖ్యమంత్రి అంతర్రాష్ట్రాలను కలిపే రహదారి నిర్మాణం చేయండి:ఆదివాసీ పార్టీ,ఆదివాసీ జెఏసి
## జిల్లా కలెక్టర్ ద్వారా ముఖ్యమంత్రికి వినతి పత్రం

**జనసముద్రం న్యూస్‌తేది అక్టోబర్ 1**


అల్లూరి జిల్లా ముఖ్యమంత్రి అంతర్రాష్ట్రాలను కలిపే రహదారి నిర్మాణం చేపట్టాలని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు భారత్ ఆదివాసీపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మొట్టడం రాజబాబు ఆంధ్ర ప్రదేశ్ ఆదివాసీ జెఏసి జిల్లా చైర్మన్ రామారావుదొర వినతి పత్రం ద్వారా కోరారు.

ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణ,ఒడిషా,చత్తీష్ఘర్ రాష్ట్రాల వైపు వెళ్లే రహదారి(విశాఖపట్నం నుండి భద్రాచలం రహదారి) అల్లూరి సీతారామరాజు జిల్లా జికె వీధి మండలం ఆర్వీనగర్ నుండి వై రామవరం మండలంపాలగెడ్డవరకుపూర్తిగాచిధిలమైపోయిందని, గతంలో ఈ 75.కిమీ అంతర్రాష్ట్ర రహదారికి సమారు 84కోట్ల రూపాయలు 2014-19 మధ్య కాలంలో తెదేపా ప్రభుత్వం హయాంలో నిధులు విడుదల చేసినప్పటికీ రహదారి పనులు చేయలేదని,ఈ రహదారి మీదుగా వివిధ రాష్ట్రాలకు ప్రయాణం చేసేవారు తీవ్ర ఇబ్బందులకు



గురవుతున్నారని, వైద్యపరంగా ఐదు పీ హెచ్ సి ల ప్రజలు అనగా మంగంపాడు. సీలేరు. దారకొండ. సప్పర్ల. గూడెం కొత్త వీధి పేషెంట్లు ఈ రహదారి మీదనే ప్రయాణం చేసి చాలా ఇబ్బంది పడుతున్నారు. డొంకరాయి, సీలేరు. మోతుగూడెం జల విద్యుత్తు ప్రాజెక్టులకు సంబంధించిన ఉద్యోగులు,ఆ ప్రాంతంలో నివసించే సుమారు 100గ్రామాల ప్రజలకు ముఖ్యంగ

ా ఆదివాసీప్రజలకు ఏ ఆరోగ్య సమస్య వచ్చినా ఇదే రహదారి మీదుగా ఇటు పాడేరు గానీ, నర్సీపట్నం గానీ, విశాఖపట్నం గానీ, అటు భద్రాచలం గానీ వెళ్ళవలసి ఉంటుంది. అత్యవసర సమయంలో అంబులెన్స్ కూడా సకాలంలో అందుబాటులో లేకపోవడంతో ఈ ప్రాంతంలో ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని,ఒకవైపు దేశంలో శాస్త్ర సాంకేతిక రంగాల్లో అభివృద్ధి చెందుతున్న సమయంలో ఆదివాసీ పల్లెల్లోకి అంబులెన్స్ కూడా రాలేని పరిస్థితి ఉందంటే ఉదాహరణకు ఈ రహదారే ఒక నిదర్శనం. అంతర్రాష్టలను కలిపే ఈ రహదారిని త్వరగా బాగు చేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జెఏసి ఇంటలెక్సువల్ మెంబర్ నర్సి పాపారావు,గిరిజన విద్యార్థి సంఘం ప్రతినిధులు మణుగూరి బాబి, బూడిదమాధవరావు, అనిల్, రవి,శంకర్ తదితరులు పాల్గొన్నారు.




**జనసముద్రం న్యూస్,తేది అక్టోబర్ 1**

## తెలంగాణా ఆదివాసీ సమాజానికి సంపూర్ణ మద్దతు:ఆదివాసీపార్టీ

అల్లూరి జిల్లా తెలంగాణ ఆదివాసీ సమాజానికి భారత్ ఆదివాసీపార్టీ నుండి సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామని భారత్ ఆదివాసీ పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు మొట్టడం రాజబాబు అన్నారు.

1976లో భారతదేశం ఎమర్జెన్సీలో ఉండగా పార్లమెంట్ లో ఎటువంటి తీర్మానం లేకుండా మైదానవాసులైనా లంబాడీలు గిరిజన జాబితాలోకి చేర్చడంతోగిరిజనులకు రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్ ని మొత్తం ఉపయోగించుకోవడమే కాకుండా,లంబడీలు ఉండే రాష్ట్రాలనుండి వలసలు పెరిగి తెలంగాణాలో ఆదివాసీలు(9 తెగలు)3 శాతం ఉండగా,లంబాడీలు 7 శాతమై,గిరిజన రిజర్వేషన్లు పూర్తిగా ఉపయోగించుకొని స్వీపర్ నుండి చీఫ్ ల వరకు,అటెండర్ నుండి ఐఎఎస్,ఐపిఎస్ అధికారులుగా, ఆర్థికంగా,రాజకీయంగా అభివృద్ధి చెందుతూ ఆదివాసీలను అణగదొక్కుతున్నారు. లంబడాలు 60 లక్షలమంది వరకు ఉన్నామని, 60 అసెంబ్లీలలో తమ ప్రభావం ఉంటుందని ప్రభుత్వాలనే మార్చే దమ్ముందని పార్టీలనే భయపెట్టే పరిస్థితికి లంబాడీలు పెరిగారని,వలస వచ్చి అడ్డదారుల్లో గిరిజన జాబితాలోకి వచ్చిన లంబాడీలను గిరిజన జాబితానుండీ తొలగించాలని తెలంగాణ ఆదివాసీ సమాజం చేస్తున్న పోరాటానికి భారత్ ఆదివాసీపార్టీ మరియు ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జెఏసి సంపూర్ణమైనా మద్దతు ఉంటుందని ఆయన అన్నారు.

## మహిషాసుర మర్ధిని గా శ్రీ ఈశ్వరి మహదేవి

**దొనకొండ అక్టోబర్ 1 జన సముద్రం :**

మండల కేంద్రంలో స్థానిక విరాట్ నగర్ లో శ్రీ ఆనంద ఆశ్రమంలోదేవి శరన్నవరాత్రులో భాగంగా పదవరోజు శ్రీ ఆనంద ఆశ్రమంలో వేంచేసి యున్న శ్రీ ఈశ్వరిమహదేవి మహిషాసుర మర్ధినిగా దర్శనమిచ్చారు ఉదయం 7 గంటల నుండి గణపతి పూజ అమ్మవారి అభిషేకములు చేసి మహిషాసుర మర్ధినిగా అలంకరించి శ్రీ కాలిక అష్టోత్తర శతనామావళి శ్రీ చక్ర అర్చన కుంకుమార్చనలు శ్రీ కాళికాంబ సప్తశతి విశేష ఆయుధ పూజలు వాహన పూజలునిర్వహించిశ్రీగోవిందమాంబశ్రీవీరబ్రహ్మేంద్ర ద స్వామి వారికి ప్రత్యేక అలంకరణలు చేశారు

దర్శి గాయత్రి పరివారచే శ్రీ గాయత్రీ యజ్ఞం శ్రీ కాళికాంబ యజ్ఞం నిర్వహించి మహా నైవేద్యం పూర్ణాహుతిమహిళలచేసామూహికమంగళహారతులు నిర్వహించారు ప్రదోషకాలంలో బిందు తీర్థం

బలిహరణ నిర్వహించారు తదనంతరం భైరవానంద స్వామి మాట్లాడుతూ 11వ రోజు శ్రీ ఈశ్వరి దేవి శాంతస్వరూపిణిగా రాజరాజేశ్వరిగా సర్వ అలంకరణభూసినిగా దర్శనమిస్తుందన్నారు



అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు వచ్చిన భక్తులకు అర్చకులు మని బాబు శర్మ తీర్థప్రసాదాలు అందజేశారు ఉభయ దాతలు వెంకటాపురం వాస్తవ్యులు ఏదుమాటి కాశయ్య అన్నదానం చేశారు

## ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ ల పంపిణీలో పాల్గొన్న వేముల మంగమ్మ





**జనసముద్రంన్యూస్, మాచర్ల, అక్టోబర్ 1:**

ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమం పల్నాడు జిల్లా మాచర్ల పట్టణం లోని పదో వార్డులో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాల మేరకు బుధవారం జరిగింది. ఈ పంపిణీ కార్యక్రమం లో సచివాలయ సిబ్బంది తో పాటు పదో వార్డు మహిళా నాయకురాలు వేముల మంగమ్మ కూడా పాల్గొని అర్హులైన లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లు అందజేశారు.

## ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమం లో పాల్గొన్న టీడీపీ బృందం



**జనసముద్రంన్యూస్, మాచర్ల, అక్టోబర్ 1**

డైనమిక్ లీడర్, మాచర్ల నియోజకవర్గ శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాల మేరకు పల్నాడు జిల్లా మాచర్ల పట్టణం లోని 10వ వార్డు 95వ బూత్ లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ పెన్షన్ ల పంపిణీ కా ్యక్రమం లో సచివాలయ సిబ్బంది మరియు పదో వార్డు అధ్యక్షుడు జంధ్యాల సత్యనారాయణ, పదో వార్డు ప్రధాన కార్యదర్శి పత్తిపాటి నాగేంద్ర, వేముల మంగమ్మ, చల్లా హనుమంతు పలువురు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, పాల్గొనడం జరిగిందని పదో వార్డు 63వ బూత్ ఇంచార్జ్ షేక్ జానీ భాషా తెలియజేశారు.

## 29వ వార్డు లో జరిగిన “ఎన్టీఆర్ భరోసా సామాజిక” పెన్షన్ల పంపిణి కార్యక్రమం





**జనసముద్రంన్యూస్, మాచర్ల, అక్టోబర్ 1**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మాచర్ల నియోజకవర్గ శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాల మేరకు పల్నాడు జిల్లా మాచర్ల పట్టణం నందు గల 29వ వార్డులో 01-10-2025 బుధవారం ఉదయం 6 గంటలకు “ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ” కార్యక్రమం జరిగింది.

ఈ కార్యక్రమంలో భాగంగా జిఎస్టి ద్వారా తగ్గిన ధరలు గురించి కూడా వార్డు ప్రజలకు వివరించటం జరిగింది. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బందితో పాటు టీడీపీ నాయకులు మొహిద్దిన్ పాల్గొనడం జరిగింది.

## ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న కదిరి ఎమ్మెల్యే గౌ శ్రీ కందికుంట వెంకటప్రసాద్





**సత్య సాయి జిల్లా కదిరి తాలూకా**
**తలుపుల మండలం జన సముద్రం న్యూస్ అక్టోబర్ 1**

కదిరి నియోజకవర్గం తలపుల మండల మేజర్ పంచాయతీ కురుగుట్ట పల్లి లో ఎన్టీఆర్ భరోసా సామాజికపెన్షన్లపంపిణికార్యక్రమంలోపాల్గొనిలబ్దిదారుల ఇంటివద్దకువెళ్ళి పెన్షన్ పంపిణి చేసిన కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు గౌ శ్రీ కందికుంట వెంకటప్రసాద్

ఈ కార్యక్రమంలో మండల ఎన్డీయే నాయకులు,టీడీపీ నాయకులు కార్యకర్తలు పెద్దయెత్తున పాల్గొన్నారు.

## సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో పాల్గొన్న కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్





**సత్య సాయి జిల్లా కదిరి తాలూకా తలుపుల మండలం**
**జనసముద్రం న్యూస్ అక్టోబర్ 1**

తలపుల మండల మేజర్ పంచాయతీ కురుగుట్ట పల్లి లో సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో పాల్గొని జీఎస్టీ 2.0 వల్ల రైతు సోదరులకు, వినియోగదారులకు కలిగే ప్రయోజనాలు కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజల్లో తీసువెళ్ళవలసిన బాధ్యత నాయకులది కార్యకర్తలది అని తెలియజేసిన కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు గౌ శ్రీ కందికుంట వెంకటప్రసాద్ గారు ఈ కార్యక్రమంలో కదిరి నియోజకవర్గ పరిశీలకులు వహీద్ హుస్సేన్, స్వచ్ఛ ఆంధ్ర మిషన్ కమిషన్ డైరెక్టర్ పర్వీన్ బాను,మండల ఎన్డీయే నాయకులు,టీడీపీ నాయకులు కార్యకర్తలు పెద్దయెత్తున పాల్గొన్నారు.

## 22వ వార్డు లో జరిగిన
## ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమం





**జనసముద్రంన్యూస్,మాచర్ల, అక్టోబర్ 1**

పల్నాడు జిల్లా మాచర్ల పట్టణం లోని 22వ వార్డు లోని 90వ బూత్ లో బుధవారం ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో 90వ బూత్ ఇంచార్జ్ బత్తుల నీలం రాజు, మాచర్ల మున్సిపల్ కమిషనర్ ధూళిపాళ్ల వేణుబాబు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.




## మహిషాసుర మర్ధిని అవతారం లో భక్తులకు దర్శనమిచ్చిన కనకదుర్గమ్మ అమ్మవారు

**జనసముద్రంన్యూస్, వెల్దుర్తి మండలం, అక్టోబర్ 1 :**
పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని యర్రబాలెం గ్రామంలో గల శ్రీ హరిహర బాలనాగేంద్రస్వామి దేవాలయం లో వెలసియున్న దుర్గాదేవి దేవి నవరాత్రులలో భాగంగా 10వ రోజు మహిషాసుర మర్దిని అవతారం లో భక్తులకు దర్శనమిచ్చింది. ఈ సందర్భంగా ఆలయ పూజారి సాయి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం అమ్మవారి నైవేద్యం, తీర్ధ ప్రసాదాలు భక్తులకు అందజేశారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.

## ఆలయ శిఖరం అభివృద్ధికి కోసం ఆర్ధిక వితరణ

**- కుందుర్పి వితరణ దాత రూ2116లును వితరణ .**
**- దాత ఫణి భూషణ క్యాసప కమిటి సభ్యులు కృతజ్ఞతలు.**



**కుందుర్పి, సెప్టెంబర్ 01, జనసముద్రం న్యూస్:**
ఈనెల 22న జనసముద్రం న్యూస్ దిన పత్రికలో ఆలయం అభివృద్ధికి ఆర్థిక వితరణ అనే వార్త కథనం ప్రచురితం చేసిన విషయం పాఠకులకు విదితమే. అయితే మహబూబ్ నగర్ లో విధి నిర్వహణలో జయశంకర్ భూపాల పల్లి జిల్లాలో అసిస్టెంట్ పే అండ్ అకౌంట్స్ ఆఫీసర్ డబ్ల్యూ అండ్ పి గా పని చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగి అయిన .ఆయన కుందుర్పి స్వ గ్రామ వాసి ఎ,ఫణిభూషణ క్యాసప ఆ వార్తకు సోమవారం స్పందించారు. ఆయన మంగళవారం ఆలయంకు రూ, 2,116లును మంగళవారం పోన్ పే ద్వారా కమిటీ సభ్యులుకు పోన్ పే చేసి తన ఉదార స్వభావాన్ని చాటుకున్నారు. తన గ్రామము తనకు ఏమి ఇచ్చినదని ఎదురు చూడకుండా విడి,మనము మన గ్రామానికి ఎదో ఒక అభివృద్ధి కార్యక్రమానికి సహయ సహకారాలు అందించా లన్నారు. ప్రతి ఒక్కరు సేవ దృక్పథంతో ముందుకు పయనించాలని ఆయన కోరారు. సేవలోనే ఆత్మ సంతృప్తి కలదని వివరించారు. ఆలయానికి ఆర్థిక సహాయాన్ని అందించిన పణి భూషణ క్యాసపకు ఆలయ కమిటీ సభ్యులు బి, కోదండ రాములు,సినియర్ జర్నలిస్ట్,కె, మర్రి స్వామి లు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ దాత వితరణ సొమ్మును అలయ శిఖరం కలస అభివృద్ధికి వినియెస్తామని వారు తెలిపారు.

## 19వ వార్డు లో జరిగిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమంపాల్గొన్న బొగ్గవరపు శ్రీనివాసరావు







**జనసముద్రంన్యూస్, మాచర్ల, అక్టోబర్ 1:**
మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాల మేరకు పల్నాడు జిల్లా మాచర్ల పట్టణం లోని 19వ వార్డులో 1.10.2025 బుధవారం ఉదయం నుంచే ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది.
ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బందితో కలిసి టీడీపీ నాయకులు బొగ్గవరపు శ్రీనివాసరావు పాల్గొనడం జరిగింది.

## 10వ వార్డు 95వ బూత్ లో జరిగిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమం

**జనసముద్రంన్యూస్, మాచర్ల, అక్టోబర్ 1:**



పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గ శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి, మాచర్ల పట్టణ అధ్యక్షులు కొమెరా దుర్గారావు ఆదేశాల మేరకు మాచర్ల పట్టణం పదో వార్డు 95వ బూత్ లో బుధవారం ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది.
ఈ పింఛన్ పంపిణీ కార్యక్రమంలో బూత్ ఇంచార్జి ఉప్పుతోళ్ళ చెన్నకేశవులు, బూత్ కో కన్వీనర్ పేట్ల రామంజి మరియు సచివాలయం సిబ్బంది, తెలుగుదేశం పార్టీ నాయకులు, బిజెపి నాయకులు, జనసేన పార్టీ నాయకులు పాల్గొని పెన్షన్లు పంపిణీ చేయడం జరిగింది.



## వైభవంగా వాసవి మాత హోమం

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, అక్టోబర్ 1:**
ఒంటిమిట్ట అమ్మవారి శాలలో వెలసిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి నవరాత్రులలో భాగంగా పదవరోజు బుధవారం మహార్నవమి సందర్భంగా "వాసవి మాత హెూమం" వైభవంగాజరిగినది. వేద మంత్రాల మధ్య హెూమం నిర్వహించారు.
ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు సోమిశెట్టి మనోహర్ బాబు ఆధ్వర్యంలో శరన్నవరాత్రి వేడుకలు ఘనంగా జరిగాయి పంచామృతాలతో వాసవి మాతకు అభిషేకం జరిగినది. మంగళ హారతి తీర్థ ప్రసాద వినియోగం జరిగింది.

## తన్నీరు ఆంజనేయులు సంస్మరణ సభ లో పాల్గొని నివాళులు అర్పించిన దుర్గారావు





**జనసముద్రంన్యూస్, మాచర్ల, అక్టోబర్ 1 :**
గుంటూరు సిద్ధార్థ గార్డెన్స్ నందు బుధవారం జరిగిన తన్నీరు ఆంజనేయులు సంస్మరణ సభా కార్యక్రమంలో పాల్గొని పలువురు నివాళులు అర్పించారు. నివాళులు అర్పించిన వారిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వడ్డెర సంఘ కార్పొరేషన్ డైరెక్టర్ మరియు మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు, టీడీపీ సీనియర్ నాయకులు కొమెర అనంతరాములు పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## గిరిజనేతరభూనిర్వాసితులకు రక్షణ కల్పిస్తూ, సబ్ కలెక్టర్ ఆదేశాలుఅఖిలపక్షం.

**జనసముద్రంన్యూస్,తేది అక్టోబర్ 1**
అల్లూరి జిల్లాచింతూరు డివిజన్ గత రెండు నెలలుగా పరిహారం 1లక్ష 15 వేల నష్టపరిహారం పొందిన భూములను సిపిఎం గిరిజన సంఘం భూ ఉద్యమం పేరుతో పేదల భూములను ఆక్రమించి తీవ్ర ఇబ్బందులకు గురిచేసిన విషయమై అఖిలపక్ష కమిటీగా ఏర్పడి ప్రభుత్వం దృష్టికి తెలపగా 22/09/25 తేది (గత నెల) నిర్వశిత భూములను సిపిఎం గాని ఇతర ఎవరైనా ఆక్రమించడం చట్ట విరుద్ధం నేరం.
ఎవరైనాఆక్రమిస్తేచట్టపరమైనచర్యలుతీసుకుంటామని సబ్ కలెక్టర్ చింతూరు వారు ఆదేశాలు జారీ చేయడంహర్షించనీయమైనదనిఅఖిలపక్షం తెలిపింది. ఇప్పటికైనా సిపిఎం పార్టీ తన రాజకీయ స్వార్థతో ఇటువంటి తప్పుడు చర్యలు చేయవద్దని అఖిలపక్షం తెలిపింది. ఈరోజు విఆర్ పురం లో అఖిలపక్ష కమిటీ తరపున సబ్ కలెక్టర్ ఇచ్చిన ఆదేశాలు కాపీని ఇస్తూ ప్రెస్ మీట్ నిర్వచించాము. ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు. బిజెపి టిడిపి వైసిపి జనసేన సిపిఐ నాయకులు పాల్గొన్నారు. ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలలో సెక్షన్ 38/1, 38/2,4/4 ప్రకారం నిర్వహిత రైతులకు పూర్తి ప్యాకేజీ ఇచ్చి ఇక్కడి నుంచి తరలి వెళ్లే వరకు వారికి హక్కు ఉంటుందని పరిగణించడం జరిగింది మూడవ వ్యక్తి ప్రవేశం నేరంగా పరిగణించ పడుతుందని ఆదేశాలు ఇచ్చారని పూర్తిగా ప్యాకేజీ వచ్చేవరకు నిరసితులకి ప్రభుత్వం పూర్తిగా అండగా ఉంటుందని ఆదేశాలు ఇచ్చారని అఖిలపక్ష నాయకులు తెలిపారు.
ఈ పోరాటంలో రైతులు ఉద్యమానికి సహకరించిన స్థానిక ఎమ్మెల్యే శ్రీమతి శిరీషదేవి,మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మి గారికి,ఎమ్మెల్సీ శ్రీ అనంత బాబు గారికి మరియుపాత్రికేయులకుప్రత్యేకమైన ధన్యవాదాములు అనిఅఖిలపక్ష నాయకులు తెలిపారు
ఈ కార్యక్రమంలో బీజేపీ -పాయం వెంకయ్య ( మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి) ముత్యాల రాంబాబు (మండల అధ్యక్షులు) సోంది నాగేశ్వరావు( ఎస్టీ మోర్చా డివిజన్ నాయకులు) ఉయిక రత్తయ్య (మండల సెక్రెటరీ) కడుపు వెంకటరమణ( సీనియర్ నాయకులు) గూటల రాంబాబు (సీనియర్ నాయకులు) బుర్ర కామేశ్వరి (జిల్లా కార్యదర్శి) కరక పవన్ కుమార్ (కూనవరం మండల అధ్యక్షులు) వైసీపీ- మాదిరెడ్డి సత్తిబాబు (మండల అధ్యక్షులు) మాచర్ల గంగయ్య (రాష్ట్ర కమిటీ) బొడ్డు సత్యనారాయణ (జిల్లా కమిటీ) చిక్కల బాలకృష్ణ (జిల్లా అధికార ప్రతినిధి) మోడంనరేష్ టీడీపీ- వాళ్ల రంగారెడ్డి (జడ్పిటిసి) ముత్యాల రామారావు (మాజీ





జడ్పిటిసి ) బుర్ర నరసింహారావు, ముత్యాల శేఖర్, సిపిఐ- జుత్తుక సూర్యచంద్రరావు (సీనియర్ నాయకులు) కర్నాటి రాంబాబు (సిపిఐ సెక్రెటరీ) తాటుకూరి శ్రీను, శివగిరి కామేశ్వరావు, జనసేన- ములకల సాయి కృష్ణ (మండల అధ్యక్షులు) బాగుల ప్రమీల రాణి (మహిళా అధ్యక్షురాలు) వాగుల అంజనరావు (కార్యదర్శి) ముంజపు సాయిరాం (యూత్ ప్రెసిడెంట్) మాచర్ల వేణు బాబు (సహాయ కార్యదర్శి)తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## విద్య ద్వారానే పిల్లల అభివృద్ధి చెందుతారు : కార్డ్స్ సంస్థ డిప్యూటీ డైరెక్టర్





**జనసముద్రం న్యూస్, మాచర్ల, అక్టోబర్ 1:**
విద్య ద్వారానే పిల్లలు అభివృద్ధి చెందుతారని కార్డ్స్ సంస్థ డిప్యూటీ డైరెక్టర్ ఎం. నాగేశ్వరరావు పూర్ణ ప్రజ్ఞచారి కవి అన్నారు. బుధవారం పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని పిడబ్ల్యూడి కాలనీలో జరిగిన కార్డ్స్ సంస్థ బాలబాట( డిఓ) డెవలప్మెంట్ ఆర్గనైజర్ల సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొని వారు మాట్లాడారు. డిఓ లు అనుసరించవలసిన విధానాలు గురించి వివరించారు. బాలబాట ద్వారా 1వ తరగతి నుండి 5వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఆటపాటల ద్వారా విద్యనందించటం, పెరటి తోటల పెంపకం, పచ్చదనం పరిశుభ్రత, స్వయం సహాయక జీవన విధానం ఈ నాలుగు అంశాలపై బాలబాట సమాజంలో పనిచేస్తుందని, పేద దళిత విద్యార్థుల విద్య విద్యాభివృద్ధి కోసం కార్డ్ సంస్థ పాటుపడుతుందని, రంజాన్ బాబు స్థాపించిన కార్డ్స్ బాలబాట ద్వారా అనేకమంది దళిత విద్యార్థుల్లో వెలుగును నింపారని వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమానికి కార్డ్స్ సంస్థ బాలబాట ఆర్ సి ఓ పేరుపోగు ప్రసాద్ అధ్యక్షత వహించారు. దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కుక్కమూడి ప్రసాద్ మాట్లాడుతూ.. కార్డ్స్ సంస్థ బాలబాట ద్వారా అందిస్తున్న సేవలు మరువలేనివని, వారి సేవలను దళిత పేద విద్యార్థులు వినియోగించుకోవాలన్నారు. ఈ సందర్భంగా దళిత బహుజన భీమ్ సేన రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు జార్జి మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఉన్నత చదువులు చదువుకొని ప్రపంచ మేధావిగా ఎదిగాడని వారి స్ఫూర్తితో కార్డ్స్ సంస్థ బాలబాట ద్వారా అందిస్తున్న సేవలు అభినందనీయం అన్నారు. అనంతరం బాలబాట డిఓ లకు రెండు నెలల ప్రావిజన్స్ ,కూరగాయల విత్తనాలు అందించారు. డీవోలతో డ్రిల్ చేయించారు.
కార్యక్రమంలో 28 మంది డి వో లు పాల్గొన్నారు.

## రంగన్నగూడెంలో ఎన్.టి.ఆర్. ఆర్థిక భరోసా పెన్షన్లను పంపిణీ చేసిన ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు

**గన్నవరం నియోజకవర్గం జనసముద్రం న్యూస్**
రాష్ట్రవ్యాప్తంగా కూటమి ప్రభుత్వం పాలసీలు ప్రజల జీవన ప్రమాణాలను మెరుగు పరుస్తున్నాయని నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్టు కమిటీ వైస్ ఛైర్మన్ ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో గన్నవరం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు సూచనలతో కృష్ణాజిల్లా బాపులపాడుమండలంరంగన్నగూడెంలో ఎన్.టి.ఆర్. భరోసాపెన్షన్లను ఉదయం గ్రామ ప్రముఖులు, నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్టు కమిటీ వైస్ ఛైర్మన్ ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు, గ్రామ సర్పంచ్ కసుకుర్తి రంగామణి, ఎం.పి.టి.సి. సభ్యులు పుసులూరి లక్ష్మీనారాయణ, గ్రామ టి.డి.పి. అధ్యక్షులు పలగాని వీరాంజనీయులుతో కలిసి లబ్దిదారులకు ఎన్.టి.ఆర్. భరోసా పెన్షన్లను పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాల అమలుతో పాటు నిజమైన సంక్షేమ



పాలనఅందిస్తోందని,కూటమిప్రభుత్వంఅధికారంలోకి వచ్చిన తరువాత ఇప్పటివరకు భారతదేశంలోనే అన్ని రాష్ట్రాలకంటే మిన్నగా లబ్దిదారులకు 45వేల కోట్లు పంపిణీ చేయటం జరిగిందని, ఎన్.టి.ఆర్ భరోసా పెన్షన్ల క్రింద బాపులపాడు మండలంలో ఈనెలలో 11,604 మంది లబ్దిదారులకు రూ.4.99 కోట్లు రంగన్న గూడెంలో 459 మంది లబ్దిదారులకు రూ.20.41లక్షలుపంపిణీ చేయటం జరుగుతుందని, ఆటో డ్రైవర్లకు అడగకుండానే కూటమి ప్రభుత్వం ఏడాదికి 15వేలు ఇచ్చేందుకు ప్రణాళిక సిద్ధం చేసి ఈనెల 4న లబ్దిదారుల ఖాతాల్లో నగదు



జమచేయటం జరుగుతుందని అన్నారు. జి.ఎస్.టి. తగ్గింపుతోసామాన్యులకుఊరట, వినియోగదారులకు చేకూరుతున్న ప్రయోజనాలను కూటమి నాయకులు గ్రామాల్లో ప్రజలకు వివరించాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో రంగన్నగూడెం పి.ఎ.సి.ఎస్. అధ్యక్షులు కనకవల్లి శేషగిరిరావు, ఎం.పి.సి.ఎస్. అధ్యక్షులు మొవ్వా శ్రీనివాసరావు, పంచాయితీ కార్యదర్శి పి. కృష్ణకాంత్, వెల్ఫేర్ అసిస్టెంట్ జె. రామకృష్ణ, డ్వాక్రా గ్రూప్ ప్రతినిధి కె.అశ్విని తదితరులు పాల్గొన్నారు.


## అవ్వా, తాతల ముఖాలలో దసరా ఆనందం తెచ్చిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు : కటికల బాలకృష్ణ





**జనసముద్రంన్యూస్, కారంపూడి, అక్టోబర్ 1**
పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం లో మండల కేంద్రమైన కారంపూడి లో 1.10.2025 బుధవారం ఉదయం 5:30ని.లకి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు స్థానిక తెలుగుదేశం కారంపూడి పట్టణ మాజీ అధ్యక్షులు కటికల బాలకృష్ణ తో కలిసి కారంపూడి మండలం ఈవో పి ఆర్ డి కసిన్యా నాయక్ పెన్షన్ లబ్ధిదారులకు పెన్షన్ అందజేసే కార్యక్రమంలో నిమగ్నం అయిపోయారు. అందరూ దసరా పండుగ ఉత్సవాలను జరుపుకుంటుంటే వృద్ధులు నిరుత్సాహపడకుండా ఆనంద ఉత్సాహాలతో గడపటానికి అనువుగా డబ్బులు వారి చేతికి అందటం వారికి ఎంతో సంతోషాన్ని ఇస్తుందని బాలకృష్ణ అన్నారు. గురువారం దసరా పండుగ జరుపుకొనుటకు అవ్వా, తాతలకు ప్రభుత్వం అందిస్తున్న కానుక గా ఈ పెన్షన్ ని చెప్పవచ్చును అని, ఆర్థిక స్తోమత లేని పెన్షన్ లబ్ధిదారులకు ప్రభుత్వం ఎంతో కొంత చేయూతనిచ్చి వారిని ఆదుకుంటుందని ఈవోపీఆర్డి కసిన్యా నాయక్ అన్నారు.

## జగిత్యాల జిల్లా పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్.



**( జనసముద్రంన్యూస్,అక్టోబర్ 1 ప్రతినిధి హుస్సేన్ )**
జగిత్యాల జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల (అక్టోబర్ 1వ తేది నుండి 31 వరకు) పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపినారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని అన్నారు .శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా మరియు ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్.పి. సూచించారు.కాబట్టి జిల్లా ప్రజలు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణ కు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.

# షేక్ అమీర్ బాషా భౌతికాయానికి నివాళులు అర్పించిన సుగవాసి ప్రసాద్ బాబు




**రాయచోటి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 1**

బుధవారం రోజు రాయచోటి పట్టణం సుండుపల్లి రోడ్ దేడ్ లాక్ మసీద్ దగ్గర నివసిస్తున్న పాత రాయచోటి ఎర్ర మస్తాన్ సోదరుడు ప్రభుత్వ ఆసుపత్రి సెక్యూరిటీ గార్డ్ షేక్ అమీర్ బాషా మరణించిన విషయం తెలిసి రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు విచ్చేసి భౌతికాయానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి





**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 1**

బుధవారం రోజు మధ్యాహ్నం నియోజకవర్గంలోనే లక్కిరెడ్డిపల్లి మండలంలో పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ..

ఈసందర్భంగామంత్రి అర్హులైన ప్రతి ఒక్కరికి సామాజిక పెన్షన్లు అందిస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రజలు పెద్ద ఎత్తున ధన్యవాదాలు తెలుపుతున్నారని తెలియజేశారు...

# పేదల ఆరోగ్య ఖర్చులకి సీఎంఆర్ఎఫ్ ఒక గొప్పవరం లాంటిది: డాక్టర్ మండిపల్లి లక్ష్మి ప్రసాద్ రెడ్డి



**రాయచోటి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 1**

అనారోగ్య నమస్య తో బాధపడుతూ మెరుగున వైద్యం తమ సొంత ఖర్చుల తో చేయంచుకున్న రాయచోటి నియోజకవర్గంకి చెందిన వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి వచ్చిన చెక్కు లను మేరపూరి ఆదినారాయణ53000. వల్లూరు రజియా 40000/- లకు అందించడం జరిగింది. చెక్కులు అందుకున్న లబ్దిదారులు డాక్టర్ మండిపల్లి లక్ష్మి ప్రసాద్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియచేసారు...

# జగిత్యాల జిల్లా ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు

**- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్**

**- విజయదశమి అందరికి విజయాలు చేకూర్చాలి. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్.**




**( జనసముద్రం న్యూస్ అక్టోబర్ 1 ప్రతినిధి హుస్సేన్ )**

జగిత్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆయుధ, వాహన పూజలు.

విజయదశమి పండుగ ప్రజలకు అన్ని రంగాలలో విజయం చేకూర్చాలని ఎస్పీ అశోక్ కుమార్ ఆకాంక్షించారు. జిల్లా పోలీసు కార్యాలయంలోని ఆర్మ్డురిజర్వ్ విభాగంలో ఆయుధ పూజ, వాహన పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ దుర్గా దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. విజయదశమి పర్వదినోత్సవం అందరికి సుఖ సంతోషాలు కలిగించాలని ఆకాంక్షించారు. సందర్భంగా జిల్లా ప్రజలకు, పోలీస్ అధికారులకు సిబ్బందికి దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ పూజా కార్యక్రమాలలో డిఎస్పీ లు వెంకటరమణ, రఘు చందర్, రాములు, వెంకటరమణ రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు కిరణ్ కుమార్, వేణు, సైదులు,ఇన్స్పెక్టర్ లు శ్రీనివాస్, ఆరిఫ్ అలీ ఖాన్, రఫీక్ ఖాన్, శ్రీధర్, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సూపర్ జిఎస్టి.. సూపర్ సేవింగ్స్ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. అక్టోబర్.01.**

జీఎస్టీ తగ్గింపు... సామాన్యుడి నుండి ప్రతి ఒక్కరికి సూపర్ గిఫ్ట్: గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాములి

సూపర్ జిఎస్టి... సూపర్ సేవింగ్స్ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

జీఎస్టీ తగ్గింపుతో పేద, మధ్యతరగతి వర్గాలకు ఎన్డీయే ప్రభుత్వం సూపర్‌గిఫ్ట్ ఇచ్చిందని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు.

గుడివాడ పురపాలక సంఘ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో అధికారులతో కలిసి ఎమ్మెల్యే వెనిగండ్ల రాము బుధవారం మధ్యాహ్నం పాల్గొన్నారు.


ముందుగాజీఎస్టీతగ్గింపు వల్ల కలిగే ప్రయోజనాలను వివరిస్తూ ముద్రించిన కరపత్రాలను ఎమ్మెల్యే రాము ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ సమావేశ మందిరంలో పలు వ్యాపార సంఘాల పెద్దలు, కామర్స్ సంస్థల ప్రతినిధులు, వ్యాపార సంఘాల నాయకులతో ఎమ్మెల్యే రాము మాట్లాడారు.

అనంతరం అధికారులతో కలిసి ప్రధాన రహదారులలోని వ్యాపార దుకాణాల వద్దకు వెళ్లి వ్యాపారస్తులకు కరపత్రాలను పంపిణీ చేశారు. జీఎస్టీ తగ్గింపు వల్ల కలిగే ప్రయోజనాలను ప్రతి ఒక్కరు ప్రజలకు వివరించాలని... పాత కొత్త ధరలను ప్రదర్శించేలా దుకాణాల్లో బోర్డులు ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ....

కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన జిఎస్టి 2.0 ధరలతో పేద, మధ్య తరగతి వర్గాలకు ఎంతో లబ్ధి చేకూరుతుందని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కొనుగోలు శక్తి పెరిగి వ్యాపారస్తులకు కూడా ప్రయోజనకరంగా ఉంటుందని ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. పేద, మధ్య తరగతి వర్గాల అభ్యున్నతికి డబుల్ ఇంజిన్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని ఆయన పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సింహాద్రి మనోహర్, జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, రాష్ట్ర పన్నుల శాఖ అడిషనల్ కమిషనర్ బాలాజీ బాబు, అసిస్టెంట్ కమిషనర్ జగదీష్ బాబు, డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ సునీత, రామస్వామి,పలు కామర్స్ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.













# జీఎస్టీ సవరించడం వల్ల పేదలకు మేలు : యార్లగడ్డ






**గన్నవరం : నియోజవర్గం జనసముద్రం న్యూస్**

కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ తగ్గించడం ద్వారా పేద మధ్యతరగతి ప్రజలకు ఎంతో మేలు కలుగుతుందని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. బుధవారం ఉదయం గన్నవరం మండలం కేసరపల్లి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న యార్లగడ్డ లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలను అడిగి తెలుసుకొని వాటినిపరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ జిఎస్టి పన్ను తగ్గించడం ద్వారా పేద మధ్య తరగతి ప్రజలకు ప్రతినెలా రూ.15 వందల రూపాయల వరకు ఆదావుతుందన్నారు. గడిచిన మూడు నాలుగు రోజుల్లో తాను పలు దుకాణాలలో విక్రయాలను పరిశీలించి కొనుగోలు దారులు, విక్రయదారులతో మాట్లాడగా పన్ను తగ్గింపు వల్ల వస్తువులు రేట్లు తగ్గినట్లు చెప్పారన్నారు. సరుకుల ధరలు తగ్గటం వల్ల కొనుగోళ్ళు పెరిగాయని తద్వారా వ్యాపారం పెరిగినట్లు తెలిసిందన్నారు. గ్రామపంచాయతీలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకుగాను కేసరపల్లి గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో కాఫీ షాప్ ను ప్రారంభించినట్లు వెంకట్రావ్ వివరించారు. గన్నవరం నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో క్రికెట్ బాక్సులు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. క్రికెట్ బాక్సు ఏర్పాటు ద్వారా గ్రామాల్లో యువకులకు క్రికెట్ ఆడుకునేందుకు వీలు కలుగుతుందని ఇదే సమయంలో పంచాయతీ ఆదాయం వస్తుంది అన్నారు.

గన్నవరంనియోజకవర్గపరిధిలోకొందరు అధికారులు సమస్యల పరిష్కారం పట్ల అలసత్వం వహిస్తున్నారని అలసత్వాన్ని వీడాలని యార్లగడ్డ హెచ్చరించారు. ప్రతి నెల ఇంటింటికి వెళ్లి పింఛన్లు పంపిణీ చేయడంద్వారాప్రజల సమస్యలు తెలుసుకునేందుకు వీలు కలుగుతుందన్నారు. గన్నవరం నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతున్నట్లు యార్లగడ్డ తెలిపారు.

పింఛన్ల పంపిణీ అనంతరం కేసరపల్లి గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కుంభకోణం కాఫీ షాప్ ను ఎమ్మెల్యే యార్లగడ్డ ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గొడ్డళ్ళ చిన్న రామారావు, చిరుమామిళ్ల సూర్యం, బచ్చుల బోసు, గూడపాటి తులసి మోహన్, ఎం ఎల్ వి ప్రసాద్, సర్పంచ్ చేబ్రోలు మౌనిక, ఈవో ప్రసాద్, అన్నే హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రాంలీల ను విజయవంతం చేయండి

**చొప్పదండి(జనసముద్రం న్యూస్):**

విజయదశమిని పురస్క రించుకొని చొప్పదండి హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించే రాంలీలా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రామ్ లీలా ఉత్సవ సమితి కన్వీనర్ కటకం మహేష్ పిలుపునిచ్చారు.

చొప్పదండి పట్టణంలోని జిల్లా పరిషత్ పాఠశాల క్రీడా మైదానంలో రాంలీల కార్యక్రమ ఏర్పాట్లను ఎస్సై నరేష్ రెడ్డి మరియు కమిటీ సభ్యులు పరిశీలించడం జరిగింది.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ

ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా నిర్వహించేందుకై భారీ ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.


ఈ కార్యక్రమంలో సాంస్కృతిక కార్యక్రమాలు, వక్తలు ప్రసంగాలతో ఈ కార్యక్రమానికి ప్రత్యేక శోభను తీసుకొచ్చే విధంగా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. హిందూ బంధువులందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయగలరని కోరారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు పడకంటి క్రిష్ణ, వ్యవస్థా ప్రముఖ్ చేపూరి సత్యనారాయణ, హిందూ ఉత్సవ సమితి కన్వీనర్ ఎన్నం మునిందర్, కో-కన్వీనర్లు మోలుమురి రమేష్, నాయకులు బత్తిని ప్రశాంత్, మంచికట్ల మల్లేశం, దూస రాము, దండే మహేష్, గుండేటి శివ శంకర్, చల్ల అనూష్, తాడూరి రామకృష్ణ, శివకృష్ణ, జిట్ట కుమార్, గుర్రం సమర్ రెడ్డి, పుదరి మధు, గంగు సంపత్, జాగిరి రాజేందర్, గుడెల్లి లక్ష్మీపతి, మేడి శ్రీనివాస్, గుర్రం ఆనంద రెడ్డి, దండే సత్యానందం, మోలుమురి అశోక్, అర్ధవెల్లి శ్రీనివాస్, స్వర్గం మహేష్ తదితరులు పాల్గొన్నారు.



H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

# ప్రభుత్వాల కృషితోనే... లక్ష్య సాధనలలో సత్ఫలితాలు.

- ప్రాణ వాయువు అందించే లక్ష్యం మొక్కలకు కలదు....
- పచ్చదనంతో పరిడిలుతున్న కొండలు.
- ఉన్నపలంగా చెట్లను నరకకుండా పరిరక్షించండి.



**కుందుర్పి అక్టోబర్ 01 జనసముద్రం న్యూస్ :**
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అపార కృషితోనే 12 ఏళ్ళు అనంతరం ఆ ప్రభుత్వాల లక్ష్యం చేదించే ఆచరణలో సత్త పలితాలు ఇస్తున్నాయి. నేడు మండల కేంద్రమైన కుందుర్పిలో పెద్ద కొండల లో ఎటు చూసినా పచ్చదనంతో పచ్చ చీర కట్టి కట్టినట్టు పరిడేల్లుతుంది అనడంలో సందేహం లేదు, 2011 మార్చి 24న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామీణ స్థాయిలో ముఖ్యంగా కట్టెల పొయ్యలు లేకుండా నియంత్రించేలా, పచ్చని చెట్లు నరకకుండా పరిరక్షించాలని లక్ష్యంతో మండల కేంద్రాల్లో భారత్ గ్యాస్ కేంద్రాలను ఏర్పాటు చేసిన విషయం పాఠకులకు విధితమే. భారత్ గ్యాస్ ఏజెన్సులో సుమారు 15 వేలు పైచిలుకగా గ్యాస్ కనెక్షన్లు కలవు. అయితే 12 ఏళ్ల అనంతరం ఎట్టకేలకు ప్రజల ఇంటిలో ఇల్లాలు వంట చేయడానికి వంట చెరకు ను వినియోగించేలా అవగాహన కలిగి చైతన్య వంతలు అయ్యారు. గ్రామానికి భౌగోళిక ధృషా నలదిసిన కొండలు వెలసగా ప్రస్తుతం పెద్ద కొండ,చిన్న కొండ, దయాల్ది దిబ్బ, నిమ్మచ్చ గుట్ట , కొండలు వెలిశాయి. ఈ క్రమంలోనే ఈ కొండల్లో పలు రకాలు పచ్చని చెట్లు ఏ పుగా గుంపులుగా 15 అడుగుల ఎత్తు దాకా పెరిగాయి. ఆ ప్రస్తుతం వంట తయారీకి ప్రతి ఇంటిలోనూ వంట చెరుకు నిల్వ ఉన్న వినియోగించేవారు కరువయ్యారు. దీంతో పారాయవరణ పరిరక్షణ సాధ్యమవుతుంది. గత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను పంటగా గ్యాస్ ఉపయోగించాలా. పొగలో మహిళలు ఊది ఊది ఊపర్తిత్తులు దెబ్బ తినకుండా కట్టెల పోయేతో ఇబ్బందులు పడకుండా చెక్కు పెట్టింది. వంట చెరుకు ఎండినది పుష్కలంగా ఉన్న కలప వినియోగించేవారు కనిపించరు.

మానవ మనుగడుకు పచ్చని మొక్కలు చాలా అవసరం లా దోహ ద పడతాయి. చెట్లు ఉంటేనే క్షేమం లేకపోతే మనకు క్షమంగా ఏర్పడుతుంది. గ్యాస్ సిలిండర్ ధర 400 నుండి రూ. 1170 లు దాకా ధర ఆకాశాన్ని అంటిన గ్యాస్ వినియోగానికి ప్రజలు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. దీంతో సామాన్యులు పరిస్థితి తీవ్ర ఈ కట్టిన తప్పలేదు. పచ్చని మొక్కలు కార్బన్డయాక్సైడ్ ను ఆ గ్రహించి మనకు తిరిగి ఆక్సిజన్ సరఫరా చేయడానికి చాలా చక్కగా దోహదపడేలా సహకరిస్తాయి. మొక్కలు పెంచడం వల్ల వర్షాకాలంలో పాటు పండ్లు సంపదను వంట చెరుకును మనకు చేరవేస్తాయి. ప్రకృతిని మనం కాపాడితే, అ ప్రకృతి మనల్ని కాపాడుతుంది. ప్రభుత్వాలు ప్రస్తుతం మొక్కలు నాటడానికి నిధులు అధిక స్థాయిలో నిధులు వెచ్చించడంలో కన్నా ఉన్నఫలంగా ఉన్న చెట్లను నరకకుండా, పరిరక్షిస్తే భవిష్యత్తులో చెట్లు అదే పెద్ద హరితవనంగా ఏర్పడుతుంది. అని పర్యావరణం పరిరక్షణలో ఆ ప్రభుత్వాలు చిత్తశుద్ధి కొరవడింది అనడంలో అతిశయోక్తి లేదు. మొహరం పర్వదినం ఒక మాటను పచ్చని చెట్లను నెలకొల్చి అగ్నిగుండంలో యతెచ్చాగా కాల్చి వేస్తున్నారు.

ఈ సంస్కృతిని వీడి ఎండిన, కలపను భక్తులు, ఆ ప్రజల ఆలయ గుండంలో వేసి భక్తి చాటుకోవాల్సి ఉంది. ప్రస్తుతం గ్యాస్ సిలిండర్ ధర విపరీతంగా పెరగగా, సామాన్య ప్రజలు సిలిండర్లు కొనుగోలు చేయలేక, తిరిగి కట్టెల పొయ్యి శరణ్యం గా మారిందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ఏది ఏమైనా గ్యాస్ వినియోగం వల్ల ప్రజలతో అవగాహన తోనే ప్రభుత్వాల లక్ష్యాలు కార్యచరణలో చేదించడానికి సాధ్యమైంది.

# శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి అలంకారంలో శ్రీవాసవి మాత




**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, అక్టోబర్ 1:**
ఒంటిమిట్ట అమ్మవారి శాలలో వెలసిన శ్రీ వాసవి మాత 10వ రోజు బుధవారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చింది. పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. రాత్రి 9 గంటలకు మంత్రపుష్పం దశ హారతులతో మంగళహారతి తీర్థప్రసాదాలు వినియోగం జరిగింది.

# గోపాల్ ను పరామర్శించిన:-మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్



**జనసముద్రం అక్టోబర్ 01: డిండి :**
డిండి మండలం పెద్ద తండాకు చెందిన గోపాల్ పాము కాటుకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. బుధవారం దేవరకొండ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో గోపాల్ నీ బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పరామర్శించారు. ఈ సందర్భంగా రవీంద్ర కుమార్ మాట్లాడుతూ మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. గోపాల్ త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు రమావత్ తులసిరామ్,వడిత్య బాలు తదితరులు పాల్గొన్నారు.

# జీఎస్టీ తగ్గింపు.. ఏపీలో సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్, పై చింతలపూడి లో ఎంపీడీవోతో సమావేశం అయినా ఎమ్మెల్యే రోషన్ కుమార్



**జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి అక్టోబర్ 01**
నరేంద్ర మోదీ సర్కార్ జీఎస్టీ తగ్గించడంతో.. దాని ప్రయోజనాలను ప్రజలకు తెలియజెప్పాలని ఏపీ సర్కార్ నిర్ణయించింది. జీఎస్టీ లాభాలను ప్రజలకు వివరించేందుకు పలు కార్యక్రమాలు చేపట్ట వలసిందిగా ఎమ్మెల్యే రోషన్ కుమార్ అధికారులను ఆదేశించారు. ఇటీవలి GST రేటు 12% నుండి 5%కి తగ్గింపు ఖర్చులను తగ్గించడం మరియు స్థిరత్వానికి మద్దతు ఇవ్వడం ద్వారా చాలా అవసరమైన ఉపశమనాన్ని అందిస్తుందన్నారు
ఈమేరకుశాఖల వారీగా కార్యక్రమాలు రూపొందించాలని ఇతర శాఖల అధికారులతో సమన్వయంతో ముందుకు వెళ్లాలని రోషన్ కుమార్ సూచించారు







sPublished by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram